అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-హనుమకొండ

ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్

నూతన విద్యా సంవత్సరంలోకి అడుగుపెట్టిన విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యాసంస్థల యాజమాన్యాలకు స్వాగతం పలుకుతూ నవతెలంగాణ ఆధ్వర్యంలో



ఎడ్యుకేషన్ స్పెషల్

ఉమ్మడి వరంగల్ విద్యాశాఖలో..

9 ఏండ్లుగా నియామకాలు నిల్..
'మన వూరు - మన బడి'లో 171 బడుల్లో పనులు పూర్తి

2,325 పోస్టులు ఖాళీ



జిల్లా	పాఠశాలలు	ఎంపిక	పూర్తైనవి	పూర్తి కానివి
వరంగల్	645	223	27	96
హన్మకొండ	533	176	20	150
జనగామ	508	176	38	138
మహబాద్	898	315	35	280
ములుగు	353	125	36	89
భూపాలపల్లి	442	149	15	134

(బొక్కా దయాసాగర్-వరంగల్)

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 3,379 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 2,325 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక నియామ కాలు త్వరితగతిన చేపడుతారని ఆశించిన బీఈడీ, డీఈడీ పట్టభద్రులకు తొమ్మిదేండ్లుగా ఎదురుచూపులు తప్పలేదు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేదలకు చదువు అందని ద్రాక్షగా మారుతోంది. అత్యధికంగా వరంగల్, జనగామ, మహబూబాబాద్ జిల్లాల్లో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వరంగల్ జిల్లాలో 500, జనగామలో 474, మహబూబాబాద్‌లో 409, ములుగు లో 307, హన్మకొండలో 271 ఉపాధ్యా యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వరంగ ల్ జిల్లాలో 645 ప్రభుత్వ పాఠశాలలు న్నాయి. ఇందులో 3,040 మంది ఉపా ధ్యాయులు పనిచేయాల్సి ఉంది. ప్రస్తుతం 2,540 మంది మాత్రమే పనిచేస్తున్నారు. హన్మకొండ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు 149, ఎస్జీటీలు 122 మొత్తంగా 271 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా హన్మకొండ జిల్లాలో నాల్గవ తరగతి ఉద్యోగులు, రికార్డు అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 34 ఖాళీగా వున్నాయి. ములుగు జిల్లాలో 307 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో 353 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. స్కూల్ అసిస్టెంట్లు 493కు 346 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 147 ఖాళీలున్నాయి. ఎస్జీటీలు 863 పోస్టులకు 730 మంది మాత్రమే పని చేస్తున్నారు. 130 పోస్టులు ఖాళీగా వున్నాయి. పీజీహెచ్ఎం పోస్టులు 22, ఎంఇవో పోస్టులు 8 ఖాళీగా వున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు 178, ఎస్జీటీలు 186, పీజీ హెచ్ఎంలు 45 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా నాల్గవ తరగతి, జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్ పోస్టులు 51ఖాళీగా ఉన్నాయి. భూపాలపల్లి జిల్లాలో 364 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇందులో స్కూల్ అసిస్టెంట్లు 178, ఎస్జీటీలు 186 పోస్టులు ఖాళీగా వున్నాయి. జనగామ జిల్లాలో 508 పాఠశాలలున్నాయి. ఇందులో 35,965 మంది విద్యనభ్యసిస్తున్నారు. జిల్లాలో 2,570 టీచర్ పోస్టులకు గాను 2,146 మంది టీచర్లు పనిచేస్తున్నారు. 474 పోస్టులు ఖాళీగా వున్నాయి. పీజీహెచ్ఎం పోస్టులు 99కి గాను 50 పోస్టులు ఖాళీగా ఉండడం గమనార్హం. 'మన వూరు - మన బడి', 'మన బస్తీ - మన బడి' కార్యక్రమంలో భాగంగా మూడేళ్లపాటు యేటా కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి ఆయా పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించింది. మూడేళ్లపాటు ఈ పథకాన్ని పూర్తి చేయాల్సి ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తొలి విడత 1,164 పాఠశాలలను ఎంపిక చేశారు. ఫిబ్రవరిలో ఈ పథకం కింద పనులను చేపట్టారు, 4 నెలలు గడిచినా ఇప్పటి వరకు 171 బడుల్లో మాత్రమే పనులను పూర్తి చేశారు. దీంతో 1,993 బడుల్లో నేటికీ పనులు పూర్తి కాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయి పదో యేట ప్రవేశిస్తున్న తరుణంలో దశాబ్ధి ఉత్సవాలు జరుపుకున్నా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని కనీస ప్రకటన రాష్ట్ర ప్రభుత్వం చేయకపోవడం ఆందోళనకు గురిచేస్తుంది.

వినయం... విజ్ఞానం... వివేకం... విదేశీ యానం...

వర్షటైల్ విద్యార్థుల సొంతం

నవతెలంగాణ-మహబూబాబాద్

కరస్పాండెంట్ డాక్టర్ యండి ఖాలిద్ పాషా



విద్యారంగంలో వినయం విజ్ఞానం వివేకం విదేశీయానంవర్షటైల్ విద్యార్థులకే సొంతం అని మహబూబాబాద్ పట్టణం లోని వర్ష టైల్ స్కూల్ కరస్పాండెంట్ ఎండి ఖలీద్ పాషా అన్నారు. నవతెలంగాణకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. తమ పాఠశాల ప్రారంభించిన ఎనిమిది సంవత్సరాల కాలంలోనే విద్యార్థులు వారి తల్లిదండ్రుల మనసులను గెలుచుకుందని అన్నారు. ప్రతి ఏటా ఎస్ఎస్సి ఫలితాలలో 10/10 జీపీఏతో పాటు 100% ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు తెలిపారు యాజమాన్యం పర్యవేక్షణలో ప్రతినిత్యం విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు విద్యార్థులను క్రమశిక్షణతో సర్వతోముగా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతినిత్యం విద్యార్థులలో దాగి ఉన్న విజ్ఞానాన్ని సృజనాత్మకతను తెలివితేటలను వెలికి తీసేందుకు సెమినార్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు విద్యార్థులకు ఆరవ తరగతి నుంచి ఐఐటి ఫౌండేషన్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తూ ఓఎంఆర్ షీట్ లో పరీక్షలు నిర్వహించే ఏకైక విద్యాసంస్థ తమదే అన్నారు. ఎన్‌సీసీలో రాష్ట్రస్థాయిలో సైన్స్‌ఎక్స్‌బిట్స్‌లో తమ పాఠశాల విద్యార్థులు ఎన్నో విజయాలు సాధించినట్లు తెలిపారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ప్లేవే మెథడ్‌లో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. నర్సరీ నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు ప్రత్యేకంగా బేసిక్స్ పై శ్రద్ధ చూపిస్తున్నట్లు తెలిపారు. అలాగే నర్సరీ నుంచి ఫిఫ్త్ క్లాస్ వరకు పిల్లలకు సీబీఎస్సీ బేస్డ్ కరిక్యులం ద్వారా బోధన చేస్తున్నట్లు తెలిపారు. కమ్యూనికేషన్ ఇంగ్లీష్ స్కిల్స్ కొరకు కరాడి పాత్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు ఇంటర్నెట్ సౌకర్యంతో అడ్వాన్స్ కంప్యూటర్ ల్యాబ్‌లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డిజి క్లాస్ రూమ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు రుచి సుశీ కరమైన భోజన ఆస్తులు వసతి కల్పించినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాల సుదూర విద్యార్థులకు ప్రత్యేకంగా బస్సు సౌకర్యంతో పాటు సుశిక్షకులైన డ్రైవర్లతో ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలిపారు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి సర్వతో సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతున్నట్లు ఖలీద్ పాషా తెలిపారు.

మాంటిస్సోరిలో అద్భుతమైన ఫలితాలు



ప్రిన్సిపాల్ దేవ సాయి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు ప్రతి ఏటా ఎస్ఎస్సిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దేవ సాయి తెలిపారు. నవతెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మహబూబాబాద్‌లో 2002లో స్థాపించిన మాంటిసోరి పాఠశాల కేరళ యాజమాన్యంతో నిబద్ధత అంకిత భావం కలిగిన ఉపాధ్యాయ బృందంతో విద్య బోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఎస్ఎస్సి ఫలితాలు 100% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.పాఠశాల చెందిన చెందిన ఎండి నజియా, కె.స్ఫూర్తి 9.8 గ్రేడ్ సాధించినట్లు తెలిపారు.మరో నలుగురు విద్యార్థులు 9.5 గ్రేడ్ సాధించినట్లు తెలిపారు. గత 13 సంవత్సరాలుగా తమ పాఠశాలలో వరుసగా 100% ఎస్ఎస్సిలో ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన ఐదుగురు పూర్వ విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఐఐటి కళాశాలలో చదువు పూర్తి చేశారని మరో ఎనిమిది మంది ఐఐటి కళాశాలలో చదువుతున్నారని అన్నారు. ఐదుగురు విద్యార్థులు ఎన్ఐటిలో విద్యా వ్యాసం పూర్తి చేయగా మరో ఆరుగురు ఎన్ఐటిలో విద్యావేసం ప్రస్తుతం చేస్తున్నారని తెలిపారు. తమ పాఠశాలకు చెందిన ఐదుగురు పూర్వ విద్యార్థులు వైద్యులుగా పనిచేస్తున్నారని మరో 9 మంది వివిధ వైద్య కళాశాలలో చదువుతున్నారని తెలిపారు. అనేకమంది పూర విద్యార్థులు విదేశాల్లో విద్యాభ్యాసం చేస్తున్నారని ఉన్నత ఉద్యోగాలలో ఉన్నారని తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులకు ఉజ్జీలమైన ఆశాజనకమైన భ విష్యత్తు అందించేందుకు నైపుణ్యాన్ని వెలికితీస్తూ క్రమశిక్షణతో కూడిన విద్య అందిస్తున్నట్లు తెలిపారు.తమ పాఠశాల విద్యార్థులకు రోజు వారిగా ఐఐటి, నీట్‌కు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అందమైనవిశాలమైన భవనం,మైదానంఆటస్థలం కాలుష్య రహిత వాతావరణం ప్రత్యేకమైన బ్లాకులు తాగునీటి, టాయిలెట్ల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పాఠశాలకు విద్యార్థులకు పంపించాలని ప్రిన్సిపాల్ దేవ సాయి కోరారు.

కృష్ణవేణి పాఠశాల విద్యార్థుల విజయకేతనం : ప్రిన్సిపాల్ పూర్ణం భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-మహేబూబాబాద్





మహబూబాబాద్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 10వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయ దుందుభి మోగించినట్లు ప్రిన్సిపాల్ పూర్ణం భూపాల్ రెడ్డి తెలిపారు. ప్రతి ఏటా తన పాఠశాల విద్యార్థులు అత్యుత్త ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు ప్రతి ఏటా తమ పాఠశాల విద్యార్థులు 100% ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో కేజీ నుంచి ఎస్ఎస్సి వరకు విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యమైన బోధన ఆంగ్ల మధ్యంలో అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు వినయం క్రమశిక్షణ సామాజిక బాధ్యత విజ్ఞానం అందిస్తున్నట్లు తెలిపారు విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు సంస్కృతి సాంప్రదాయాలు తెలంగాణ విశిష్టత భారతదేశం ఔన్నత్యాన్ని బోధిస్తున్నట్టు తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యార్థులకు ప్రత్యేకంగా శ్రద్ధతో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యారంగంలో అపార అనుభవం కలిగిన శిక్షణ పొందిన విద్యావంతులు అయిన ఉపాధ్యాయ బృందం తో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో విజయం సాధించి అగ్రస్థానంలో నిలిచినట్లు తెలిపారు. తమ పాఠశాలను ఎస్ఎస్సిలో పరీక్ష రాసిన విద్యార్థులందరూ విజయం సాధించినట్లు తెలిపారు.తమ పాఠశాలలో ప్రత్యేకంగా విద్యార్థులకు కిండర్ గార్డెన్స్ విధానంలో బోధన చేస్తున్నట్లు తెలిపారు. నర్సరీ నుంచి ప్లేవే మెథడ్‌లో బోధన చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థి ఏ స్థాయిలో ఉన్నప్పటికీ వారిని ఉన్నత స్థాయిగా తీర్చిదిద్ది విశిష్ట ఫలితాలతో విజయం సాధించేలా శిక్షణ ఇవ్వడం తన ప్రత్యేకత అన్నారు. నర్సరీ నుంచి పదవ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థులకు అన్ని రంగాల్లో విశిష్టమైన బోధన చేస్తున్నట్లు తెలిపారు. విద్యా రంగంలో మహోన్నతమైన అనుభవం కలిగిన అంకితభావం కలిగిన అధ్యాపక బృందంతో బోధన చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు చరిత్రక అంశాలు కంప్యూటర్ పరిజ్ఞానం సామాజిక అంశాలు దేశ ప్రపంచ రాజకీయాలు చారిత్రాత్మక అంశాలు సునిషితంగా అర్థమయ్యే రీతిలో బోధన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి తమకి ఇష్టమైన రంగంలో రాణించేలా వారిని తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తారని తెలిపారు విద్యారంగంలో మరిన్ని విజయాలు సాధించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు తమకు సంపూర్ణ సహాయ సహకారాలు మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు

శ్రీ నారాయణ పాఠశాలలో మెరుగైన విద్య

కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపాల్ ఎ స్రవంతి




నవతెలంగాణ-గణపురం

శ్రీ నారాయణ పాఠశాలలో అన్ని సౌకర్యాల తో పాటు సుశిక్షుతులైన, అర్హత, అనుభవ మున్న ఉపాధ్యాయులతో ఆంగ్ల మాధ్యమంలో విద్యనందిస్తున్నామని మన గ్రామంలో ప్రతి విద్యార్థి ప్రైవేట్ పాఠశాలలో చేరేవిధంగా అందరు కృషి చేయాలని కరస్పాండెంట్-అని శెట్టి భానుచందర్ కోరారు. ఆయన సోమవారం నవతెలంగాణతో మాట్లాడారు. విద్యార్థులతో మమేకమై స్నేహపూర్వక వాతావరణంలో విద్యనందిస్తు న్నామన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న అందరూ ఉన్నత చదువులు చదివిన వారే ఉండడం సంతోషకరమ న్నారు. ఉపాధ్యాయులు స్వామి(బీఎస్‌సి, బీఈడీ)ఐఐటీ ప్లే వే మెథడ్‌లో గణిత శాస్త్రంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నార న్నారు. ఉపాధ్యాయుడు నర్సయ్య మాట్లా డుతూ.. కృత్యాల ద్వారా ఇంగ్లీషులో విద్యా ర్థులకు విద్యను బోధిస్తు న్నామన్నారు. ఎజాజ్ సర్- ఫిజికల్ సైన్స్, ఐఐటీ, రాజ్‌కుమార్ సర్- బయోలాజికల్ సైన్స్ అండ్ నీట్ యాకుబ్పాషా సర్- హిందీ రాజమల్లు సార్ - తెలుగు భానుచందర్ సర్- సోషల్ స్టడీస్అండ్ ఎన్టీఎస్ఈ, ప్రీ-సివిల్స్ స్రవంతి టీచర్-అబాకస్, ఆధునిక, సాంకేతిక పద్ధతులతో పిల్లలకు బోధిస్తున్నారన్నారు. బడిబయట పిల్లలు లేకుండా, బడిఈడు పిల్లలు అందరు ప్రైవేట్ బడుల్లో ఉండేలా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తమ పాఠశాలలో సకల సౌకర్యాలతో అన్ని వసతులు కల్పించి మెరుగైన విద్యనందిస్తున్నట్టు తెలిపారు. ఘన్‌పూర్(ఎం) గ్రామపరిధిలోని ప్రతి ఒక్క తల్లి,తండ్రి వారి పిల్లలను తమ పాఠశాలలో చేర్పించాలన్నారు. పిల్లలకు కరాటే, కుంగ్ ఫూ వంటి అదనపు కోర్సులు అందుబా టులో ఉన్నాయన్నారు. పాశ్చాత్య నృత్యం తదితర కల్చరల్ అక్టివిటీస్ తో ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులకు విద్యనంది స్తున్నామని కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపాల్ ఎ స్రవంతి తెలిపారు.



'మన ఊరు-మనబడి'తో

కార్పొరేట్‌కు దీటుగా పోటీ

మండల విద్యాధికారి గొంది దివాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా విధానాన్ని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో మన ఊరు మనబడి కార్యక్రమంతో కార్పొరేట్కు దీటుగా పోటీ పడుతున్నామని మండల విద్యాధికారి గొంది దివాకర్ అన్నారు. నవతెలంగాణ ఎడ్యుకేషన్ స్పెషల్ సందర్భంగా ఎంఈఓ గొంది దివాకర్ నవతెలంగాణతో మాట్లాడారు. మండల వ్యాప్తంగా 48 పాఠశాలలు ఉండగా వీటిలో ఉన్నత పాఠశాలలు 9, వీటిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గౌట్ హైస్కూల్ కస్తూరిబా గాంధీ విద్యాలయం తెలంగాణ మోడల్ పాఠశాల ఆశ్రమ పాఠశాలలో ఉన్నాయి. ఎంపీపీఎస్ 24 , యుపిఎస్ 6, ఐటీడీఏ జిపిఎస్ 9 పాఠశాలలు నిర్వహణలో ఉన్నాయని అన్నారు. మొదటి విడత మన ఊరు మనబడిలో భాగంగా 8 ప్రైమరీ మరియు అప్పర్ ప్రైమరీ పాఠశాలలు నాలుగు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు నిధులు కేటాయించబడి పనులు పూర్తి దశలో ఉన్నాయని అన్నారు. మన ఊరు మన బడిలో భాగంగా పూర్తి విద్యా విధానంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. కాబట్టి పిల్లల తల్లిదండ్రులు అర్థం చేసుకొని లక్షల రూపాయల సొమ్మును ప్రైవేటు పాఠశాలలకు ఖర్చు పెట్టకుండా పొదుపు చేసుకుంటూ ఎంతో శిక్షణాతులైన ఉపాధ్యాయులచే విద్యను బోధిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. లక్షల రూపాయల విలువ చేసే డిజిటల్ బోర్డ్స్ , ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత నోటు పుస్తకాలు ఉచిత యూనిఫామ్‌లు వీటన్నిటితో తల్లిదండ్రుల సొమ్ము వధా కాకుండా విద్యార్థులకు మేలైన విద్య అందిస్తున్నామని అన్నారు. పిల్లల మానసిక వికాసానికి శారీర క ఆరోగ్యానికి కషి చేస్తూ నిరంతరం సలహాలు సూచనలతో విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నామని అపారమైన అనుభవం కలిగిన ఉపాధ్యాయ బందం ఉన్నారని అన్నారు. పిల్లలకు లోకజ్ఞానాన్ని సామాజిక విలువలు, ప్రపంచ విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా వేలాది పుస్తకాలతో కూడిన గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. విద్యార్థులలో సజనాత్మకతను పెంపొందించేలా ప్రయోగాలకు నిలవైన ఆధునిక సైన్స్ ల్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. వారానికి మూడు పర్యాయములు కోడిగుడ్లు ప్రతిరోజు రుచికరమైన మధ్యాహ్నం భోజనానికి అవసరమైన హాలు సకల సౌకర్యాలతో విశాలమైన పాఠశాల ప్రాంగణం విద్యార్థులకు అందుబాటులో ఉందన్నారు. అన్ని ఆటలకు సంబంధించిన ఆట వస్తువులు క్రీడా సామాగ్రి సువిశాలమైన క్రీడా మైదానాలు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్లు బాసర ట్రిపుల్ ఐటికి సులువైన ఎంపిక విధానం ఎనిమిదవ తరగతి చదివే విద్యార్థులకు నిర్వహించే ఎన్ఎంఎస్ పరీక్షల్లో నెగ్గితే సంవత్సరానికి 12వేల రూపాయల చొప్పున డిగ్రీ వరకు స్కాలర్షిప్ సౌకర్యం వీటికి తోడుగా పూర్వ విద్యార్థుల ఎనలేని సేవలు ఉన్నాయని మీకోసం మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు కషిచేసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి పరిశీలించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి వినియోగిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకునే విధంగా సహకరించాలని అన్నారు.

విద్య బోధన విధానం జీవితకాలం గుర్తుండాలి

సిద్ధార్థ హై-స్కూల్ ప్రిన్సిపాల్ రామ్‌కిషోర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



పాఠశాల ఉపాధ్యాయుల విద్యా బోధన విధానం పిల్లలకు జీవితకాలం గుర్తుండాలని అప్పుడే మన బోధనకు సార్ధకత చేకూరుతుందని అని సిద్ధార్థ హై స్కూల్ ప్రిన్సిపల్ రామ్‌కిషోర్ అన్నారు. నవతెలంగాణ ఎడ్యుకేషన్ స్పెషల్ సందర్భంగా రామ్ కిషోర్ మాట్లాడారు. పాఠశాలలో నవోదయ సైనిక్ ఎంట్రెన్స్ కోచింగ్‌ని స్థాపించిన ప్రథమ సంవత్సరంలో నవోదయ పరీక్షలో ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందన్నారు రెండవ సంవత్సరంలోనే అద్భుతమైన అత్యుత్తమ ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. కోచింగ్ తీసుకున్న 12 మంది విద్యార్థులు పూర్తిస్థాయిలో నవోదయ కు ఎంపిక కావడం జరిగిందని ఉపాధ్యాయుల అందరి సమిష్టి కషితో విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పిల్లల ఏకాగ్రతతో తాము ఈ విజయాన్ని సాధించినట్లు గర్వంగా చెబుతున్నానని అన్నారు. ప్రస్తుతం పాఠశాలలో నవోదయకు మరో బ్యాచ్ ని సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఇకపై ప్రతి సంవత్సరం నవోదయ మరియు సైనిక్ స్కూల్ ఎంట్రెన్సుకు పాఠశాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులను పంపడమే లక్ష్యంగా సన్నద్ధం అవుతున్నామని అన్నారు. గణితం మరియు షార్ట్ కట్స్ , టెక్నిక్స్ ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నామని అన్నారు. డైలీ, వీక్లీ మరియు గ్రాండ్ టెస్టులు నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాన్ని అభివద్ధి పరచడం జరుగుతుందన్నారు అపార అనుభవం గల అధ్యాపకులతోని విద్యాబోధన కొనసాగిస్తున్నామని విద్యార్థుల్లో పోటీతత్వం పెంచడానికి గెస్ట్ లెక్చర్స్ ఇస్తున్నామన్నారు. ప్రత్యేక స్టడీ మెటీరియల్ తెలుగు ఇంగ్లీష్ వ్యాకరణం తో పాటు పాఠ్యాంశ విశ్లేషణ తక్కువ ఫీజుతో అత్యుత్తమ శిక్షణ రెసిడెన్షియల్ విద్యార్థులకు క్వాలిటీ ఫుడ్ అందిస్తున్నామన్నారు. పరిశుభ్రమైన వాతావరణం కల్పించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక తరగతుల ద్వారా వారి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కషి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం నవోదయ ఎంట్రన్స్ ఫలితాల్లో పాఠశాల నుండి 12 మంది విద్యార్థులు ఎంపిక కావడం తోపాఠశాల పరిస్థితులు ఉపాధ్యాయుల బోధన విధానంతీసుకుంటున్న చర్యలు విద్యార్థుల ఆరోగ్య అభివద్ధి అన్ని రకాలుగా ప్రభావం చూపుతోందని ఇది ఒక శుభ పరిణామంగా భావిస్తున్నామని అన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని ములకలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు జీజేఎస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్లు బ్యాగులు పలకలు సుమారు 20 వేల రూపాయల విలువైన వస్తువులను ఎంఈఓ ప్రభాకర్ ప్రధానోపాధ్యాయులు రమేష్ సమక్షంలో ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్వకేట్ గంగిశెట్టి వెంకటరత్నం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. తన తల్లిదండ్రులు గంగిశెట్టి జనమ్మ శంకర్‌దాస్ జ్ఞాపకార్థం ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సంవత్సరం గురుకులంలో సీటు సాధించిన అక్షయ, అభినవ్, సిద్ధు, యశ్వంత్‌కు ఒక్కరికి రూ.500 చొప్పున రూ.2000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మొట్లపల్లి హెచ్ఎం నరసింహా స్వామి, ఉపాధ్యాయులు రాము, సుమలత, స్వర్ణలత, ఫౌండేషన్ కుటుంబ సభ్యులు రామకృష్ణ, నిర్మల, శ్రీనివాస్, జయ శ్రీ, స్వరూప రాణి, రామ్మూర్తి, సాంబ మూర్తి, జలజ, ఎస్ ఎం సి చైర్మన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి


జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్

నవతెలంగాణ-భూపాలపల్లి



గౌడ విద్యార్థిని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఆకాంక్షించారు. సోమవారం గోప హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐఐటీలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, మెడల్స్, సర్టిఫికెట్స్ తో పాటు నగదు సుమారు 60 మందికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ..జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 6 గౌడ విద్యార్థులకు కూడా ప్రతిభ పురస్కారాలు, మెడల్స్, సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందన్నారు.తన వంతుగా 10000 ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్ర కుమారస్వామి గౌడ్, మోకుదెబ్బ జిల్లా కో- కన్వీనర్ బుర్ర సదానందం గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు కొల రాజమల్లు గౌడ్, గోపా రాష్ట్ర యువజన నాయకులు బుర్ర రాకేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మాటూరి రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.










సకల వసతుల సర్కారు విద్య...

- విద్యారంగంలో విప్లవం..
-స్వరాష్ట్రంలోప్రభుత్వం ప్రత్యేక దృష్టి
ఎడ్యుకేషన్ హబ్‌గా
భూపాలపల్లి జిల్లా
-'మన ఊరు -మన బడి'తో
సమూలమార్పులు
-కార్పొరేట్‌కు దీటుగా వసతులు..
-ఇంగ్లిష్ మీడియం బోధన
-సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం,
ఉచిత పాఠ్యపుస్తకాలు,
-నోట్ బుక్కులు
-జయశంకర్ భూపాలపల్లి జిల్లా
విద్యాశాఖ అధికారి ఎన్ రామ్‌కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ కషితో జీవం పోసుకున్నది. కోట్లాది రూపాయల నిధులతో సకల వసతులు సమకూర్చుకొని కార్పొరేట్‌కు దీటుగా తయారైంది. 'మన ఊరు-మన బడి'తో ఎవరూ ఊహించనంతగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారగా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నది. ఇంకా ఇంగ్లిష్ మీడియంతోపాటు డిజిటల్ బోధన అందిస్తుండగా, ఏటా ఉత్తీర్ణత శాతం పెరుగుతున్నది. ఫలితంగా ఏయేటికాయేడు ప్రవేశాల కోసం పోటీ నెలకొంటున్నది. మరోవైపు ఈ తొమ్మిదేండ్ల కాలంలో పెద్ద ఎత్తున గురుకులాలు, కేజీబీవీలు, ఇంటర్, డిగ్రీ గురుకుల కాలేజీలు ఏర్పాటయ్యాయి. జూనియర్, డిగ్రీ కాలేజీల్లోనూ మౌలిక వసతులు సమకూరాయి. కొత్తగా జిల్లాలో వైద్య కళాశాలలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా మారి, కేజీ టూ పీజీ దాకా ఇక్కడే చదువుకునే అవకాశం ఏర్పడింది. ఎడ్యుకేషన్ స్పెషల్ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్‌కుమార్‌తో, విద్యారంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులపై ' నవ తెలంగాణ ప్రత్యేక కథనం...

రాష్ట్ర సర్కారు బలోపేతం చేసింది. కోట్లాది రూపాయలీతో కార్పొరేట్‌కు దీటుగా మార్చింది. ప్రభుత్వ బడులకు మౌలిక వసతులను సమకూర్చి, కార్పొరేట్‌కు దీటుగా మార్చేందుకు గత విద్యా సంవత్సరం నుంచి 'మన ఊరు-మన బడి'ని చేపట్టింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొత్తం 432 పాఠశాలలు ఉండగా 44,500 మంది విద్యార్థులు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు 1896 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉండగా 140 మంది సి ఆర్ టి లు విధుల్లో ఉన్నారు. జిల్లాలో 11 మండలాల గాను కేవలం నలుగురు ఇన్చార్జి ఎంఈఓ లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో432 పాఠశాలు ఉండగా, అందులో మొదటి విడుత కింద 149 పాఠశాలను మన ఊరు మన బడిలో ఎంపిక చేసింది. ఈ కార్యక్రమం కింద తరగతి గదులు, ప్రహరీలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ వెలుగులు, ఇలాంటి సౌకర్యాలను కల్పించే ప్రయత్నాలు మొదలు బెట్టారు. ఈ విద్యా సంవత్సరంలో ఎంపిక చేసిన వాటిలో15 పాఠశాలలను సర్వాంగ సుందరంగా మార్చివేశారు. దశాబ్దాలుగా మరమ్మతులు లేక పాడుబడినట్లు తయారైన సర్కారు పాఠశాలలు, నేడు 'మన ఊరు-మన బడి'తో కొత్త రూపు సంతరించుకోగా, తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గురుకులాలే.. గురుకులాలు....

సాధారణ విద్యాలయాలను మెరుగుపర్చి వాటిలో మౌలిక వసతులను కల్పించడంతో పాటు, కొత్తగా పలు గురుకులాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తెలంగాణ సాంఘిక, మైనార్టీ, గిరిజన, బీసీ సంక్షేమ శాఖలతో పాటు సాధారణశాఖ ఆధ్వర్యంలోను గురుకుల పాఠశాలలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించింది. నాలుగు శాఖల్లో కలిపి జిల్లా వ్యాప్తంగా 8 గురుకులాలను ఏర్పాటు చేశారు. ప్రారంభంలో ప్రాథమికోన్నత పాఠశాలలుగా ప్రారంభమైన ఈ గురుకులాలు ఏటేటా ఉన్నతీకరణ చేసుకుంటూ ప్రస్తుతం అన్ని జూనియర్ కాలేజీలుగా మారిపోయాయి. ఈ గురుకుల పాఠశాలల్లో 6 నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి, బోధన అన్ని చేయబడుతున్నాయి. ఒక గురుకుల విద్యార్థిపై ఏటా ప్రభుత్వం రూ. 1.25లక్షలను సగటున అంచనా వేస్తున్నట్లుగా నిపుణులు పేర్కొంటున్నారు.

జిల్లాలో ఆరు మోడల్ స్కూళ్లు...

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివద్ధికి ఎనలేని కషి చేస్తున్నది. పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు కార్పొరేట్ కు దీటుగా ఉచిత విద్య అందించేందుకు మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆరు మోడల్ స్కూళ్లను ప్రారంభించింది. విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజన వసతిని కల్పిస్తూ వారి తల్లిదండ్రులకు ఆర్థిక భారం తప్పిస్తున్నది. బాలికలకు హాస్టల్ వసతి కల్పించింది. అంతేకాక 6నుంచి 10వ తరగతి వరకు చదువుకుం టున్న విద్యార్థులకు వత్తి విద్యా కోర్సుల్లో తర్ఫీదు ఇస్తున్నారు. ఇంటర్ విద్యార్థులకు జేఈఈ, నీట్, ఎంసెట్, తదితర పోటీ పరీక్షలకు నిపుణుల ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నది. మోడల్ స్కూళ్లలో చదువుకుం టున్న విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందుతున్నారు.

అవగాహన పెంచేలా... బడిబాట..

ప్రభుత్వ ఉపాధ్యాయులు గ్రామాలలో బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు గ్రామాల్లోని ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులను గుర్తించే పనిలో నిమగ్నం అయ్యారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలు అందించే సౌకర్యాలపై ప్రజలకు వివరించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కషి చేశారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో బోధన చేప ట్టనున్నారు. ఆదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం గల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉచితంగా అం పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు. మధ్యాహ్న భోజనం వంటి వాటిని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. దీంతో ఈ విద్యా సంవత్సరం 1860 మంది విద్యార్థులను బడిలో చేర్పించారు.

మోడల్అత్యుత్తమ విద్యాబోధన...

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం మోడల్ పాఠశాలలు మొగుళ్లపల్లి, గణపురం, కాటారం, మల్హర్రా రావు, మహాముత్తారం, చిట్యాల మండలాల్లో మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఈ స్కూళ్లలో 2,999 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరానికి ఒక్కొక్క మోడల్ స్కూల్‌లో 8వ తరగతిలో 100 సీట్ల చొప్పున మొత్తం 600 సీట్లతో పాటు 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను కూడా ప్రవేశ పరీక్ష నిర్వహించి భర్తీ చేశారు.

తలమానికంగా మెడికల్ కాలేజీలు..

తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర సర్కారు జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసింది. భూపాలపల్లి మెడికల్ కాలేజీలో 150 సీట్లతో మొదటి విద్యా సంవత్సరం పూర్తయింది. ఈ విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కాలేజీ ఏర్పాటు కానున్నాయి. రెండువేల కోట్ల వ్యయంతో మెడికల్ కాలేజీలు, వాటికి అనుబంధంగా దవాఖానలు, హాస్టల్స్, ప్రయోగ శాలల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. మొత్తంగా జిల్లా విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి.

అందుబాటులోకి ఆంగ్ల విద్య..

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో తెచ్చిన అతి కీలకమైన మార్పు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ప్రారంభించడం. ప్రపంచీకరణ వల్ల నేడు విశ్వమే ఒక కుగ్రామంగా మారిపోయిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం బోధన విద్యార్థులను ఆకర్షించలేకపోయింది. ఈ నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య తగ్గడం మొదలైంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర సర్కారు సరికొత్త నిర్ణయం తీసుకున్నది. విద్యార్థులు మరింతగా రాణించాలన్నా.. పోటీ ప్రపంచంతో పోటీ పడాలన్నా ఆంగ్ల విద్య అవసరమని గుర్తించింది. ఈ మేరకు ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి ఇంగ్లిష్ మీడియంలో బోధించేందుకు అనుమతించింది. ప్రాథమిక స్థాయిలో తెలుగును ఒక సబ్జెక్టుగా కంపల్సరీ చేస్తూనే ఇంగ్లిష్‌లో బోధనకు అవకాశం ఇవ్వగా, ప్రభుత్వ పాఠశాలలకు తిరిగి జవసత్వాలు వచ్చాయి. విద్యార్థుల సంఖ్య ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వం పాఠశాలల్లోనే అందుకు నిదర్శనం. మోడల్ సూల్స్, గురుకులాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో ఆంగ్ల బోదన సాగుతున్నది. ఇక కస్తూర్బా రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్‌ల్లోనూ వసతులను మెరుగు పర్చారు. కస్తూర్బా పాఠశాలల స్థాయిని సైతం ఉన్నతీకరించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల కస్తూర్బా, మోడల్ స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య పెరిగింది.

క్రీడలు, సాంకేతిక పరిజ్ఞానంపై దష్టి...

ప్రభుత్వ విద్యార్థులకు క్రీడలు, సాంకేతిక నైపుణ్యంపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర సర్కారు నిధులను మంజూరు చేస్తున్నది. గతంలో క్రీడా నిధి కింద, పిల్లల వద్ద నుంచి వసూలు చేసిన డబ్బులతో క్రీడలను నిర్వహించేవారు. అయితే విద్యాహక్కు చట్టంతో పిల్లల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు వీలు లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడా నిధితో సంబంధం లేకుండా ప్రతి పాఠశాలకూ క్రీడా నిధులను మంజూరు చేసింది. ప్రతి ప్రాథమికోన్నత పాఠశాలకు ఐదువేలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు 10వేల చొప్పున పాఠశాలలకు క్రీడానిధులను గత విద్యా సంవత్సరం అందించింది. ఈ నిధులతో పాఠశాలల్లో మళ్లీ క్రీడలు ప్రారంభమయ్యాయి. అలాగే ప్రతి పాఠశాలలోనూ సాంకేతిక పరమైన బోధన సాగించాలనే సంకల్పంతో డిజిటల్ తరగతులను పాఠశాలల్లో ప్రారంభించారు. ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేశారు. మూడు ఎల్ఈడీ స్క్రీన్‌లు, ట్యాబ్‌లు, జనరేటర్, గ్రీన్‌బోర్డు, బ్యాటరీతో డిజిటల్ తరగతి గదులు రూపుదిద్దుకున్నాయి.



చదువుకు పేదరికం అడ్డుకాకుడదు

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

నవతెలంగాణ-ములుగు

చదువుకు పేదరికం అడ్డుకాకూడదని, చదువే అన్నిటికీ మార్గం చూపిస్తుందని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన నేత నవ్య అనే విద్యార్థిని హాస్టల్ లో తస్లీమా చేర్పించారు. సోమవారం ములుగు మండలం మాధవరావుపల్లి కస్తూర్బా హాస్టల్ ప్రిన్సిపాల్ తో తస్లీమా మాట్లాడి అడ్మిషన్ ఇప్పించారు. చదువుకు ఎలాంటి భేదాలు ఉండవని, చదువే ప్రతి సమస్యకూ పరిష్కారం చూపుతుందని తస్లీమా అన్నారు, చదువుతోనే పేదరికం దూరమవుతుందని అన్నారు, విద్యార్థినికి స్కూల్ బ్యాగు, దుస్తులను తస్లీమా అందించారు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ - ములుగు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ప్రజావాణి లో వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పాఠ పుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలని విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించాలని అన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. అన్ని ప్రభుత్వ బడులను మన ఊరు మనబడి పథకం కింద చేర్చాలని, పెరిగిన ధరలకు అనుకూలంగా మెనూ చార్జీలు పెంచాలని అన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, బాత్రూములు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారుల స్పందించి విద్యార్థుల సమస్య పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుగులోత్ రమేష్, సాదు రాకేష్, లక్ష్మణ్, పవన్, శివ తదితరులు పాల్గొన్నారు.



సమత డిగ్రీ కళాశాల

పరీక్ష సెంటర్ రద్దు చేయాలి

పరీక్షల నిర్వహణ అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల అధ్యక్షుడు ఈదురు అజిత్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న డిగ్రీ నాలుగు ,ఆరవ సెమిస్టర్ పరీక్షల్లో భాగంగా తొర్రూరు మండల కేంద్రంలోని ఉన్న సమత డిగ్రీ ప్రైవేట్ కళాశాల సెంటర్లో సమతా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఇన్విజిలేటర్లు సాయిరాం డిగ్రీ ప్రైవేటు కళాశాల విద్యార్థులతోని కుమ్మక్కై వారి వద్ద డబ్బులు వసూలు చేసుకుంటూ వారితో మాస్ కాపీయింగ్ చేయించుకుంటూ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల అధ్యక్షుడు ఈదురు అజిత్ కుమార్ ఆరోపించారు. సోమవారం కళాశాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అజిత్ కుమార్ మాట్లాడుతూ సమతా డిగ్రీ కళాశాల సెంటర్లో నాలుగవ సెమిస్టర్ ఎకనామిక్స్ పరీక్షలు జరుగుతున్న తరుణంలో కళాశాల యాజమాన్యం, ప్రైవేటు కళాశాలలతో కుమ్మక్కై వారి వద్ద డబ్బులు వసూలు చేసుకుంటూ పరీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇలా మాస్ కాపీయింగ్ చేయించడం వల్ల మిగిలిన విద్యార్థులకు ఇబ్బందికరంగా మారుతున్నట్లు వారు తెలిపారు. కావున తక్షణమే కళాశాల సెంటర్‌ను రద్దు చేయాలని కోరారు. సమతా డిగ్రీ సెంటర్లో కనీస వసతులు లేకుండా ఇన్విజిలేటర్లు యదేచ్ఛగా మొబైల్ ఫోన్లు వాడుకుంటూ,విద్యార్థులకు ఫోన్లు ఇచ్చి మరి పరీక్షలు రాయిస్తున్నారని ఆరోపించారు. కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల ఉన్నతాధికారి పి మల్లారెడ్డి స్పందించి చర్యలు తీసుకోవాలని అజిత్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కార్యదర్శి మహమ్మద్ అమీర్, నాయకులు దయాకర్, అజయ్, శివ, శ్రీనివాస్ ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

నవతెలంగాణ-నర్సింహులపేట



విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని నర్సింహులపేట నోడల్ ఆఫీసర్ శ్రీలత అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలలను సందర్శించారు.పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆమె సూచించారు. పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి




ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 76 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.















కార్పొరేట్‌ను తలపించేలా...!

ఎర్రబెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల
విద్యార్థులకు అందుబాటులో సకల సదుపాయాలు
ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పించండి
ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-వేలేరు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరు-మనబడి కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మోడల్ పాఠశాలగా ఎంపిక అయింది. దీంతో రూ.16లక్షల52వేల182తో పనులు పూర్తి చేయగా కార్పొరేట్ పాఠశాలను తలపించేలా దర్శనమిస్తోంది. తాగునీటి సౌకర్యానికి రూ.2,62,639, ఎలెక్ట్రిఫికేషన్‌కు రూ.142558, పెయింటింగ్‌కు రూ.4,13,608, గ్రీన్ చాక్ బోర్డ్స్‌కు రూ.81,545, ఫర్నిచర్‌కు రూ.4,94,264, మేజర్ అండ్ మైనర్ మరమ్మతులకు రూ.2,57,568 ఖర్చు చేసి సకల సదుపాయాలతో సర్వాంగ సుందరంగా ఎర్రబెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తయారు చేశారు. వీటితోపాటు శు శిక్షుతులైన ఉన్నతవిద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని పాఠశాల యాజమాన్య కమిటీ, ఉపాధ్యాయ బందం అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మన ఊరు - మనబడి కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఎర్రబెల్లి మోడల్ పాఠశాలగా ఎంపిక కావడంతో పనులు త్వరగా పూర్తి చేసామని పేర్కొన్నారు. తల్లితండ్రులు వారి పిల్లలను ప్రయివేట్ పాఠశాలలకు పంపించి ఆర్థిక భారాన్ని మోయకుండా అన్ని సదుపాయాలున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని చెబుతున్నారు.





ప్రతి ఒక్కరు కషి చేయాలి : ఎస్ఎంసీ చైర్మెన్ వి స్వాతి



పాఠశాలలో అన్ని వసతులతో పాటు సుశిక్షుతులైన, అర్హత, అనుభవమున్న ఉపాధ్యాయులతో ఇంగ్లిష్ మీడియంలో విద్యనందిస్తున్నాం. గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరేలా అందరు కషి చేయాలి.

మెరుగైన విద్యనందిస్తున్నాం : హెచ్ఎం గణపతినాయక్



విద్యార్థులతో మమేకమై స్నేహపూర్వక వాతావరణంలో విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తున్నాం. గ్రామంలోని తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రయివేటుకు పంపకుండా ప్రభుత్వ బడిలో చేర్పించాలి. ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వ బడుల బలోపేతానికి అందరూ పాటుపడాలి.

విద్యార్థులకు సుచిత శిక్షణ : ఉపాధ్యాయులు పి వెంకటేశ్వర్లు



ప్లే వే మెథడ్‌లో గణిత శాస్త్రంలో విద్యార్థులకు శిక్షణ నిస్తున్నాం. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బోధన చేస్తున్నాం. తల్లిదండ్రులు ప్రయివేటుకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలి.

కృత్యాల ద్వారా బోధన : ఉపాధ్యాయురాలు రాధిక



కృత్యాల ద్వారా ఇంగ్లీషులో విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నాం. ఆటపాటలతో కూడిన విద్యనందిస్తున్నాం. అన్ని విధాల వారి మేధస్సును పెంపొందించేందుకు పాటుపడుతున్నాం. ప్రయివేటు బడులకు విద్యార్థులను పంపి ఆర్థికంగా చితికిపోవద్దు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య : ఉపాధ్యాయురాలు కిశోరీ

బడిబయట పిల్లలు లేకుండా, బడిఈడు పిల్లలు అందరు బడులలో ఉండేవిధంగా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది. ఎర్రబెల్లి గ్రామ పరిధిలోని ప్రతి ఒక్క తల్లి,తండ్రి మీ పిల్లలను ప్రయివేట్ పాఠశాలలో చేర్పించి ఆర్థిక బారాన్ని మోయకండి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా నాణ్యామైన ఇంగ్లిష్ మీడియంలో విద్య ఉచితంగా రెండుజతల ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, వర్కుబుక్స్, రాగిజావతో పాటు వారానికి మూడు కోడిగుడ్లతో పౌష్టికరమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుంది.



ప్రభుత్వ బుడల్లోనే చేర్పించాలి

ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలతో సకల సదుపాయాలను కల్పిస్తోంది. వీటిని ప్రజలు వినియోగించుకోవాలంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి.

: సీఆర్పీ మొగిలిచర్ల శ్రీనివాస్



అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ వినతి

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు బొడ్డు స్మరన్ కుమ్మరి రాజులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో ని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భవేశ్ మిశ్రా ను కలిసి వినతి పత్రం అందించారు ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవ త్సరం ప్రారంభమై 20 రోజులు గడుస్తు న్నప్పటికీ విద్యారంగా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు విధానంగా ఉన్నాయన్నారు. ఒక దిక్కు ప్రైవేటు కార్పొరేట్ విద్య సంస్థలు విద్యార్థులు తల్లిదండ్రులు నుండి బుక్స్ మరియు యూనిఫార్మ్స్ పేరుతో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని పిలుస్తుంటే విద్యాశాఖ అధికారులు పట్టించు కోవడం లేదన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలి ఫీజుల నియంత్రణ చట్టాన్నీ పగడ్బం దీగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందజేయాలని, పెరిగిన ధరలకు అనుగు ణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాల న్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్ఎంఎస్ హాస్టల్స్ సొంత భవనాలు నిర్మించాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలన్నారు. మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని అదేవిధంగా బిసి వసతిగృహప్రవేశాలకు ఆన్లైన్ పద్ధతిని రద్దు చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెన్నూరు రాజు, జిల్లా కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో పఠనోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ-వాజేడు

చదువే అభ్యాసనానికి మూలం, చదువు తోనే జ్ఞాపక శక్తి పెరుగుతుందని, పఠణోత్సవ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర రావు విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. వాజేడు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పఠనోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి స్వరూప్ సింగ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

హనుమకొండ జిల్లా డీఈవో డాక్టర్ అబ్దుల్ హై



నవతెలంగాణ-హన్మకొండ

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జిల్లాలోని తల్లి దండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని హన్మకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన 'నవతెలంగాణ' విలేకరితో మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వ పాఠ శాలలను బలోపేతంచేయుటకు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చే ర్పించుటకు ప్రభుత్వ ఉపాధ్యాయులచే బడిబాట కార్యక్రమం నిర్వహి స్తున్నామని ఇప్పటివరకు జిల్లాలో బడిబాట కార్యక్రమం ద్వారా 3721 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని ఇంకా ఈ కార్యక్రమా న్ని ప్రభుత్వం జూలై 6 వరకు పొడిగించిందని బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని కోరారు. హనుమ కొండజిల్లాలో ఇప్పటివరకు 42, 304 మంది విద్యార్థులు చదువుతున్నా రని వీరందరికీ రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులు, విద్యార్థులంద రికీ పుస్తకాలు కూడా పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 122 ఖాళీలు ఉన్నాయని విద్యా వాలంటీర్లను తీసుకోవాలని ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని తెలిపారు. విద్యార్థులకు ఈనెల 20 నుండి ఉదయం రాగి జావా ఇస్తున్నామని, వారానికి మూడు కోడిగుడ్ల చొప్పున 5వేల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నామని తెలిపారు. 'మనబస్తీ మనబడి' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చే రాలని వారికి నైపుణ్యత గల ఉపాధ్యాయులచే బోధన పద్ధతుల ద్వారా వి ద్యాబోధన చేస్తామని తెలిపారు.

యువజనోత్సవాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-వరంగల్

నెహ్రూ యువ కేంద్ర వరంగల్ యువజన వ్యవ హారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం సౌజన్యంతో వరంగల్ జిల్లా కలెక్టర్ ఆ దేశాల మేరకు, అజాధికా అమత్ మహోత్సవ్ కార్య క్రమంలో భాగంగా బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమంలో యువత పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని నెహ్రూయువ కేంద్రజిల్లా యువజన అధికారి చిం తల అన్వేష్ తెలిపారు. సందర్భంగా ఎంపీ పసునూరి దయాకర్, ఎన్ వైకే యూత్ ఆఫీసర్ చింతలఅన్వేష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. భార తదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని, ఆదర్శాలను, విలువలను వ్యాప్తి చేయడానికి, విభిన్న సంస్కృతుల మధ్య ఐక్యతను సాధించేందుకు, జిల్లాస్థాయిలో సాంస్కృతిక, వక్తృత్వ పెయింటింగ్, పద్య రచన మరియు మొబైల్ ఫో టోగ్రఫీ అనే 5రకాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీ లు బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలొ ఈ నెల 30 శు క్రవారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతాయి. యువతి యువకుల వయసు 15 నుండి 29 ఏళ్ల లోపు ఉండాలని, ఒక్కరు ఒక్క పోటీలో మాత్రమే పాల్గొనాలని,యంగ్ రైటర్స్ కాంటెస్ట్, యంగ్ పెయిం టింగ్ ఆర్టిస్ట్ కంటెస్ట్ మరియు మొబైల్ ఫోటోగ్రఫీ పోటీలకు ప్రథమ న గదు బహుమతి ఒక్క వెయ్యి ద్వితీయ నగదు బహుమతి రూ 750లు, తతీయ నగదు బహుమతి రూ.500 కాగా వక్తృత్వ పోటీ (డిక్లమేషన్ కాంటెస్ట్) ప్రథమ నగదు బహుమతిగా రూ 5 వేలు, ద్వితీయ నగదు బహుమతి రూ. 2వేలు, తతీయ నగదు బహుమతి రూ.5 వేలు, డిస్టిక్ కల్చరల్ ఫెస్టివల్ గ్రూప్ఈవెంట్ పోటీ విజేతలకు ప్రథమ నగదు బహు మతిగా రూ.5వేలు, ద్వితీయ రూ.2500లు, తృతీయ బహుమతి రూ. 1250లు చొప్పున అందజేస్తామన్నారు.డిక్లమెషన్ కాంటెస్ట్లో పాల్గొనే సభ్యులు పంచప్రాణ్ ఆఫ్ అమ్మృత్కాల్ అనే అంశంపైన హిందీ లేదా ఇం గ్లీషులో మాత్రమే, 7నిమిషాల పాటు ప్రసంగించవలసి ఉంటుందని తె లియజేసారు. యంగ్ పెయింటింగ్ ఆర్టిస్ట్ కాంటెస్ట్ , యంగ్ రైటర్స్ పో యెట్రీ కాంటెస్ట్ (పద్యరచన), మొబైల్ ఫోటోగ్రఫీ పోటీలు 'పంచ ప్రాణ్ ఆఫ్ అమత్కాల్' అనే అంశం పైన నిర్వహించబడుతాయి. డిస్టిక్ కల్చర ల్ ఫెస్టివల్ పోటీలో పాల్గొనే బృందాలు జానపద, సంప్రదాయ నత్య రూపాల్లో మాత్రమే ప్రదర్శనలు ఇవ్వవలసి ఉంటుంది. పై పోటీలలో పాల్గొనదలుచుకున్న సభ్యులు ముందుగానే ఈ క్రింది ఆన్లైన్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిఉంటుంది.

https://forms.gle/B3CWNTdZHY4AQXfd%7ఒక్కొక్క కాంపిటీషన్లో పరిమితితో కూడిన నిబంధనలు ఉండటం వలన సత్వరమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మరిన్ని వివరాలకు 0870-2958776, 9700409497ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

జిల్లాలో విద్యావ్యవస్థను పటిష్టం చేస్తాం

వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలో ఇటీవల విద్యాశాఖలో వచ్చిన మార్పు లకు అను గుణంగా వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి 'నవతెలంగాణ'తో ప్రత్యేక ఇంటర్వ్యూ

నవతెలంగాణ : బడిబాట కార్యక్రమంలో ఎంత మంది అడ్మిషన్ పొందారు ?

డీఈవోవాసంతి : జూన్ 14 నుండి 21 వరకు ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు అందరం కలసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సం ఖ్య పెంచేందుకు ఇంటింటికి వెళ్లి పిల్లలకు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠ శాలలో చేర్పించాలని అవగాహన కల్పించడంతో 4040 మంది విద్యా ర్థుల అడ్మిషన్ పొందారు.

నవతెలంగాణ : ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లో ఎప్పటి వరకు ఉంటాయి ?

డీఈవో వాసంతి : ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల గడువు అంటూ ఉండదు. ఎప్పుడైనా విద్యార్థులు అడ్మిషన్ పొందవచ్చు.

నవతెలంగాణ : మండలంలో ఎంఈఓల సంఖ్య కొరత ఉందా ?

డీఈవో వాసంతి : జిల్లాలో ఎంఈఓ ల సంఖ్య కొరత ఉన్నది వాస్తవమే. కానీ ఒక ఎఈఓ రెండు,మూడు మండలాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎంఈఓల పర్యవేక్షణ కొంత మేరకు ఉన్నప్పటికీ, ఆయా ప్రభుత్వ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు ప్రత్యే కంగా చొరవ తీసుకోవాలి.

నవతెలంగాణ : విద్యార్థులు లేని ప్రభుత్వ పాఠశాల పైన ఎలాంటి చర్యలు ?

డీఈవో వాసంతి : ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలసి విద్యార్థుల సం ఖ్యను పెంచే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. ఒకవేళ జులై 15 వరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటే ఆ పాఠశాలలో ఉన్న ఉపాధ్యా యులను డిప్యూటేషన్పై ఇతర ప్రభుత్వ పాఠశాలల్లోకి పంపిస్తాం.

నవతెలంగాణ : ఇప్పటికి ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయి ?

డీఈవో వాసంతి : గతంలో నుండి ఇప్పటికి వరకు 80 ప్రభుత్వ పాఠశాలలో వి ద్యార్థులు లేక మూసివేయడంజరిగింది. గత సంవత్సరంలో 11 పాఠశాలలను పునః ప్రారంభం చేశాము.

నవతెలంగాణ : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు గురించి ?

డీఈవో వాసంతి : కొన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు లేవు. చాలా వరకు పారి శుద్ధ కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో లేకపోవడంతో ఇబ్బందులు ఉన్నాయి.

నవతెలంగాణ : మన ఊరు మనబడి కార్యక్రమం గురించి వివరించండి ?

డీఈవో వాసంతి : మన ఊరు మనబడి కార్యక్రమంలో మొదట 223 ఎన్నికైనవి, అందులో ఇప్పటికీ 34 ప్రభుత్వ పాఠశాలలో పనులు పూర్తికాగా మిగతా పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయి.

నవతెలంగాణ : ఈ సంవత్సరం ఎస్ఎస్సీ బోర్డు పరీక్ష నిర్వహిస్తారా ?

డీఈవో వాసంతి : ప్రభుత్వం గైడ్ లైన్స్ ప్ర కారం ఈ సంవత్సరం ఎస్ఎస్సీ పరీక్షలు ఉంటా యి. పరీక్షలు ఉండవని కొంతమందిలో సందేహం ఉంది. కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి గైడ్లైన్స్ రాలేదు.

నవతెలంగాణ : ప్రభుత్వ గుర్తింపు లేని పాఠ శాలలపై చర్యలు ఉంటాయా ?

డీఈవో వాసంతి :ప్రతి ప్రైవేట్ పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపుఉండాలి. ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలకు నోటీసులు జారీచేసి వెంటనే రద్దు చేస్తాం.

నవతెలంగాణ : జిల్లాలో ఉపాధ్యాయుల ఖాళీలు ఎన్ని ?

డీఈవో వాసంతి : జిల్లాలో 645 స్కూల్స్ ఉన్నాయి. అందులో 3040 మంజూరై నవి. అందులో 2550 ఉపాధ్యాయులు విధుల్లో ఉన్నారు. 490 ప్రభుత్వ ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి.

నవతెలంగాణ : విద్యార్థులకు మెను ప్రకారం ఆహారం అందిస్తున్నారా ?

డీఈవో వాసంతి : చాలా వరకు మెను ప్రకారం ఆహారం మధ్యాహ్నం అందిస్తు న్నాం. మెనుప్రకారం ఆహారం అందించడానికి ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ అవస రం. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ఈ ఏడాది ఉదయం, సాయంత్రం రాగి జా వా ఇవ్వడం ప్రారంభమైంది.

నవతెలంగాణ : ఈఏడాది ఎస్ఎస్సీ ఫలితాలు ఎలా వచ్చాయి ?

డీఈవో వాసంతి : ఈ సంవత్సరంలో ఎస్ఎస్సీ ఫలితాల్లో 87.16 శాతం ఉత్తీర్ణు లయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లా 16వ స్థానం పొందింది.

నవతెలంగాణ : ఎస్ఎస్సీలో ఒకటే పరీక్ష ఉండడం ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా ?

డీఈవో వాసంతి : ఎస్ఎస్సీలో 11పేపర్లు రాయడానికి పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గత రెండేళ్ల నుండి 6 పేపర్లు రాయడం వల్ల పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేవు.

నవతెలంగాణ : చివరికి మీరు ఇచ్చే సలహాలు ?

డీఈవో వాసంతి : శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారు. మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్నది. ప్రతి ఒక్క తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి.

విద్యార్థులకు పరీక్షల అంటే భయాన్ని తొలగిస్తాం

గోల్డెన్ కిడ్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మాధవి



నవతెలంగాణ-వరంగల్

విద్యార్థులకు పరీక్ష లంటే భయంను తొలగించి ఎలాంటి పరీక్షలు నిర్వ హించిన ఉత్తమ ఫలితాలు సాధించడమే గోల్డెన్ కిడ్స్ హై స్కూల్ లక్ష్యం అ ని గోల్డెన్ కిడ్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి అన్నారు. వరంగల్ 80 ఫీట్ల రోడ్డు కోతవాడ గోల్డెన్కిడ్స్ హైస్కూల్లో 'నవతెలంగాణ'తో మాట్లాడారు. గోల్డెన్ కిడ్స్ పాఠశాలను సుజాత మా అమ్మ 1998లో తెలుగు మీడియం ప్రారంభించారు. క్రమక్రమంగా పేదవారందరికీ ఇంగ్లీష్మీడియంలో బోధిం చాలనే ఉద్దేశంతో ఇంగ్లీష్ మీడియంను గోల్డెన్ కిడ్స్ హైస్కూల్లో ప్రవేశపె ట్టాం నాటి తెలుగు మీడియం నుండి నేటి ఇంగ్లీష్ మీడియం వరకు గోల్డెన్ కిడ్స్హైస్కూల్లో చదివే విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి ఉత్తమ ఫలి తాలు సాదిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పాఠశాలపై నమ్మకం తో పంపిస్తున్నారు. అతితక్కువ ఫీజుతో నాణ్యతమైన విద్యను అందిస్తున్నాం. ఇప్పటికీ సుమారుగా 25 ఏళ్లుగా పాఠశాలను దిగ్విజయంగా నడుపుతున్నాం. అందువల్ల గత ఏడాదిలో సిల్వర్జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. అతితక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్లేవేమెథడ్స్ అదేవిధంగా అబాకాస్, 6 నుండి 10వ తరగతి వరకు వేదిక్ మాథ్స్ లోశిక్షణ ఇస్తున్నాం అందువల్ల విద్యార్థులు లెక్కలనునిమిషాలలో సమాధానాలు చెప్తు న్నారు. ఇంగ్లీష్ సబ్జెక్టులో ఫోనిక్స్ నేర్పిస్తూన్నం మౌఖికంగా చదువుకుంటు తరగతి గది లో రాస్తున్నారు. అందువల్ల మంచి హ్యాండ్ రైటింగ్తో పాటు చదవడం నేర్పిస్తున్నా మని ప్రతీసంవత్సరం ఎస్ఎస్సీ ఫలితాల్లో గోల్డెన్ కిడ్స్ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభంజనం సష్టిస్తున్నారు. ప్రతి సంవత్సరం పరీక్ష ఏదైనా ఉత్తమ ఫలితాలు గోల్డెన్ కి డ్స్విద్యార్థులకే సాధ్యమనినిరూపిస్తున్నారు.ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇస్తున్నాం. తమ దగ్గర ఆయాల పిల్లలకు ఉచిత విద్యను అందిస్తున్నం, టీచర్ల పిల్లలలో ఒక్కరికి ఉచిత విద్యను అందిస్తున్నాం.

ఈ సంవత్సరం నుండి విద్యార్థులకు మానసిక వికాసాన్ని పెంపొందిం చేందుకు కూచిపూడి నాట్యాన్ని ప్రవేశపెట్ట బోతున్నాం అదేవిధంగా ఆత్మరక్షణకు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్నాం. ఈ రోజుల్లో ఎక్కువ మంది విద్యార్థులు సెల్ఫోన్లో వీడియో గేమ్ యూట్యూబ్ ఫేస్బుక్లోచూస్తూ కొంతమంది సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం లేదు కానీ తమ విద్యార్థులకు సెల్ ఫోన్ వాడటం వల్ల ఉపయోగాలు, నిరుపయోగాల గురించి చెప్పడంతో అవసర నిమిత్తం సెల్ఫోన్ ఉపయోగించి మిగతా సమయాల్లో సెల్ఫోన్లకు దూరంగా ఉంటున్నారు. ప్రతీనెల విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతం విద్యార్థుల ప్రవర్తన గురించి తల్లిదండ్రులను అడుగుతాం ఏవిషయాల్లో వెనుకబడుతున్నారో వెనుకబడిన సబ్జెక్టులో ప్రత్యేకంగా సబ్జెక్టుటీచర్ను కేటాయించి మెరుగైనమార్కులు సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

ప్రభుత్వ పాఠశాలల్లో పఠన ఉత్సవం ప్రారంభం

నవతెలంగాణ- హనుమకొండ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం హనుమకొండ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పఠన ఉత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ప్రారంభించడానికి రాష్ట్ర పరిశీలకులుడా, రవికాంతరావు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కె. సత్య నారాయణ రెడ్డి , హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండి అబ్దుల్ హై, కోఆర్డినేటర్స్ ఎంఈఓలు మండల నోడల్ ఆఫీసర్లు వివిధ పాఠశాలలను సందర్శించారు. దాంట్లో భాగంగా వారు జిపిపిఎస్ లష్కర్ బజార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ , జెడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు పాఠశాలను సందర్శించి పఠన ఉత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి ఎండి అబ్దుల్ హై పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు బహిర్గతంగా చదవాలని , తద్వారా విద్యార్థుల్లో ధారాళంగా చదివే పఠనా నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి చదివేలా చూడాలి అన్నారు. భావవ్యక్తీకరణ సామర్థ్యం, తప్పులు లేకుండా వ్రాసే సామర్థ్యం ఏర్పడుతుందన్నారు. విద్యార్థుల స్థాయికి తగిన అంశాలను ప్రతి తరగతి గదిలో ఒక పఠన పిరియడ్ గా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. పిల్లలు ఆనందంగా పఠన కార్యక్రమంలో పాల్గొనేలా ధారాళంగా చదివేల ఉపాధ్యాయులందరూ వారి వారి సబ్జెక్టుల బోధన ద్వారా గ్రంధాలయ పుస్తకాలు ద్వారా చదివించాలన్నారు. విద్యార్థి చదివిన విషయాలను క్లాస్ రూమ్ లో పిల్లల ముందు కథల రూపంలో చెప్పించే విధంగా చూడాలన్నారు. విద్యార్థి చదివే ప్రతి విషయము అర్థం చేసుకునే విధంగా ఉపాధ్యాయుడు వారికి సూచనలు ఇవ్వాలన్నారు. అనంతరం రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఇ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ధారాళంగా చదవగలగాలని విద్యార్థులకు చదవడం ఒక అలవాటుగా మారాలని విద్యార్థులు చదవడానికి ఆనందాన్ని వ్యక్తం చేయాలని విద్యార్థులు స్వతంత్రంగా పాఠకులుగా ఎదగాలని అన్నారు. సబ్జెక్టులో సృజనాత్మకత వ్యక్తపరిచే విధంగా తన పఠనా సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. విద్యార్థుల సామూహిక పఠనం చేయించారు ఈ కార్యక్రమాన్ని జూలై 31 వరకు కొనసాగుతుందని అన్నారు. దీంట్లో భాగంగా గ్రంధా లయ వారోత్సవాలను కూడా జూలై 10 నుంచి 15 వరకు నిర్వహించి బాగా పఠణం చేయగలిగిన పిల్లలకు అభినందిం చడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రాధ, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వాహనాలను పోలీసులు తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి క్రాస్ రోడ్ వద్ద సోమవారం సాయంత్రం మహదేవపూర్ ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ తనిఖీల్లో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపీడీవో శ్రీనివాస్‌పై దాడిని ఖండిస్తున్నాం

తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టిరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా లోని వెంకటాపూర్ ఎంపీడీఓ శ్రీనివాస్ పై దాడిని తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టిరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండింస్తున్నమని అసోసియేషన్ జిల్లా అధ్యకులు అనిల్ కుమార్,ప్రధానకార్యదర్శి వినీత్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలకు సేవచేసే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఇలాంటి దాడులు సరి కాదన్నారు. ఏమైన సమస్యలు ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. కానీ, ఇలాంటి దాడులను సహించబోమన్నారు. ఎంపిడిఓ పై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిలా పోలీసులు అధికారులను, జెడ్పీ సీఈవోను కోరారు.



నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

రూ.లక్షా40వేల విలువైన నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం

నవతెలంగాణ-మరిపెడ

నకిలీ విత్తనాలు ఎరువులు,నాసిరకం పురుగుల మందులు అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై ఉక్కు పాదం మోపి కఠిన చర్యలు తీసుకుంటామని తొర్రూర్ డిఎస్పి రఘు హెచ్చరించారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాటాడారు. నమ్మదగిన సమాచారంతో మరిపేడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వర్యంలో గుండెపుడి గ్రామ శివారులో రేఖ సురేష్ వ్యవసాయ భూమి వద్ద తనిఖీ నిర్వహిస్తుండగా రెండు బస్తాలలో 90 నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లు లభించాయని అన్నారు. దాని విలువ సుమారు లక్షా నలభై వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్స్ నిందితులు పక్క రాష్ట్రంలోని మల్కాపేట వద్ద కొనుగోలు చేసి మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామానికి తరలించగా పోలీస్ వారు పట్టుకున్నారన్నారు. ఒకరిని అరెస్టు చేయగా మరొకరు పరారయ్యారని, మండల కేంద్రంలో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నకిలీ విత్తనాల విక్రయాలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు అవగాహన కల్పిస్తూనే నకిలీ విత్తనాల విక్రయదారుల సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు. నకిలీ విత్తనాల సమాచారం రైతులకు తెలిసిన గ్రామస్తులకు తెలిసిన పోలీసులకు తెలపాలన్నారు. నకిలీ విత్తన విక్రయదారుల ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, పీడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. మరిపెడ పీఎస్ పరిధిలో అక్రమ రవాణా చేస్తున్న నేరస్తులను పట్టుకున్న పవన్ కుమార్, కానిస్టేబుల్ క్రాంతి కుమార్, డ్రైవర్ సందీప్‌లను డీఎస్పీ అభినందించి రివార్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సాగర్, ఎస్సై మొగిలి, ఏవో వీరా సింగ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సత్వర పరిష్కారానికి కృషి : ఐటీడీఏ పీఓ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు వినతులను పరిశీలించి వారికి సత్వర న్యాయం చేస్తామని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన దర్బార్‌లో పీఓ వినతులు గిరిజనుల నుంచి స్వీకరించారు. వాజేడు మండలం కష్టాపురం గ్రామానికి చెందిన మడే కవిత ఎదిరలో స్టాఫ్ నర్సు ఉద్యోగం ఇప్పించాలని పీఓను వేడుకున్నారు. ఆదివాసుల హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ అధ్యక్షులు పులిసే బాలక్రిష్ణ అకులవారి ఘణపురంలో బాలికల హాస్టల్ లో కోతుల బెడద ఎక్కువ ఉన్నందున సోలార్ ఫెన్సింగ్ మంజూరు చేయాలని విన్నవించారు. వాజేడు మండలం దులపురం గ్రామానికి చెందిన గ్రామా పంచాయతి సర్పంచ్ కోరం సాంబయ్య గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, నూతన గ్రామ పంచాయతీ భవనానికి విద్యుత్‌మోటారు మంజూరు చేయాలని కోరారు. నర్సంపేట్ మండలం రాజుపేట గ్రామానికి చెందిన గ్రామా సర్పంచ్ బానోత్ దస్రునాయక్ రాజుపేట పంచాయతీ పరిధిలో ఉన్న తండాల నుంచి మరో తండాలకు వెళ్లేందుకు రోడ్డు గుంతలు పడిఉన్నాయని, శాశ్వత రోడ్డు మంజూరు చేయాలని కోరారు. కురవి మండలం బీల్యాతండా గ్రామానికి చెందిన వంకుడోత్ ఆనంద్ ఫీ రియింబర్స్‌మెంట్ మంజూరు చేయాలని కోరారు. వెంకటాపురం మండలం టేకులబోరు గ్రామానికి చెందిన కాక గంగ భవాని ఐటీడీఏ పరిధి విద్యాసంస్థల్లో పీఈటీ (సీఆర్‌టీ) నియమించాలని వేడుకున్నారు. వెంకటాపురం మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందినా చెరుకూరి నాగమ్మ ఐటీడీఏ పరిధిలో గల ఆశ్రమ పాటశాలలో స్వీపర్ పోస్టు ఇప్పించాలని వేడుకున్నారు. మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందినా పవన్ సింగ్ ఏదైనా ఆశ్రమ పాఠశాల, కళాశాలల్లో పీఈటీగా ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని కోరారు. మంగపేట మండలం బోరు నర్సాపురం గ్రామానికి చెందినా పల్లపు జైశ్రీను గురుకుల పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించాలని కోరారు. మంగపేట మండలం తొండ్యాల లక్ష్మిపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్ గా నియమించాలని విన్నవించారు. ఏటూరునాగారం మండలంలో రొయ్యూర్, శంకరాజుపల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని రొయ్యూర్ ఉప సర్పంచ్ అల్లంల చొక్కారావు(చంటి) విన్నవించారు. కార్యక్రమంలో ఈఈ హేమలత, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, పీహెచ్‌ఓ రమణ, ఏఓ దామోదర స్వామి, సెరికల్చర్ నరేందర్, ఎంఈఓ సురేందర్, ఏడీఏ శ్రీధర్, ఏసీఎంఓ రవీందర్, పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్ పాల్గొన్నారు.



అర్హులందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-ములుగు

అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మల వెంకటరెడ్డి చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ముఖ్య కార్యకర్తల సమావేశం కోర్ర రాజు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 61 కేంద్రాలలో పేద లు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే అనేక కేంద్రాలలో ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధ కాండ కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వక పోగా పేదలు ప్రభుత్వ ఊర్లో గుడిసెలు వేసుకుంటే దాడులు చేయడానికి తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. అర్హులైన ప్రజలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి గహలక్ష్మి పథకం ద్వారా పది లక్షల రూపాయలు సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో పోడు భూములు 11 లక్షలకు ఎకరాలకు హక్కుపత్రాలు ఇస్తామని నేడు నాలుగు లక్షల ఎకరాలకే పట్టాలిస్తున్నదని, ములుగు జిల్లాలో 33,000 మంది దరఖాస్తులు పెట్టుకుంటే కేవలం 7 800 మందికి మాత్రమే హక్కు పత్రాలు ఇస్తున్నారని అన్నారు. అటవీ హక్కుల చట్టం 2005 ప్రకారం అర్హులైన పోడు సాగుతారు అందరికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ జులై 3న కలెక్టర్ కార్యాలయం ముందు జరుగే మహ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు ఎండి అమ్జద్ పాషా, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు గుండెబోయిన రవి గౌడ్, గిరిజన సంఘం నాయకులు కోర్ర రాజు, సిఐటియు నాయకులు బోడ రమేష్, మహిళా సంఘంనాయకురాలు కొయ్యడ లక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు మామిడి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు మోరాన్ని తోడేస్తున్న తోడేళ్ళు!

అడ్డుకుంటే బెదిరిస్తున్న వైనం
దర్జాగా మొరం దందా...
జెసిబి ట్రాక్టర్ యజమానుల ఇష్టారాజ్యం
పట్టించుకోని అధికారులు
బొగ్గుబాయిని తలపిస్తున్న
కుమ్మరి కుంట చెరువు



నవతెలంగాణ- చిట్యాల

గత రెండు నెలల నుండి చిట్యాల మండల కేంద్రం వెంకట్రావుపల్లి (సి) శివారు మామిడికుంట చెరువులో జెసిబి ట్రాక్టర్ యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రిళ్ళు ఇష్టారాజ్యంగా చెరువు మొరం తరలిస్తూ చుట్టు పక్కల ప్రజలకు నిద్రలు లేకుండా చేస్తున్నారు. ఈ విషయాన్ని అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువును ఆనుకొని ఉన్న ఇండ్ల బాధితులు లచ్చమ్మ, మొగిలి, సందీప్, రవీందర్ తమ గోడును వెళ్లబోసుకున్నారు. సుమారుగా ఈ చెరువు కట్టను అనుకొని 30 నుంచి 40 ఇండ్లు ఉన్నాయి. గత రెండు నెలల నుండి వెంకట్రావుపల్లి (సి) కుమ్మరి కుంట చెరువులో ప్రజాప్రతినిధులు, జెసిబి ట్రాక్టర్ యజమానులు ఇష్టారాజ్యంగా చెరువులో మట్టిని అమ్ముకుంటూ డబ్బులు దండుకుంటున్నపరిస్థితి. ఈ విషయమై అనేక సందర్భాల్లో అడ్డుకుంటే తమల్ని బెదిరిస్తున్నారని తెలిపారు. చెరువును ఇప్పటికే అధిక మొత్తంలో లోతు మట్టి తీశారని దీంతో చుట్టుపక్కల నివాసముండే ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రివేళల్లో ట్రక్టర్స్ ఇండ్ల మధ్యలో నుండి వెళ్లడం వల్ల శబ్దానికి, దుమ్ముకి నిద్ర పట్టడం లేదని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. తమ ఇండ్లలో ఎవరైనా చనిపోతే బొంద పెడదామన్నా లేకుండా మట్టిని తోడేస్తున్నారని అంటున్నారు. చిట్యాల మండల కేంద్రంలో నడిబొడ్డులో ఇంత అక్రమ మొరం దందా నడు స్తున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపిస్తున్నారు. కుమ్మరి కుంట చెరువు బొగ్గు బాయిని తలపిసుందని, ప్రజా ప్రతినిధులు అధికారులు కుమ్మక్కై మొరం దందా నడిపిస్తున్నారని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువు దగ్గరలోనే పోలిస్ స్టేషన్ విద్యుత్ సబ్‌స్టేషన్, తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం చుట్టు ప్రక్కల ప్రజల ఇండ్లు ఉన్నప్పటికీ ఇంత దర్జాగా ఎలా మొరం తీస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మొరంను తోడేస్తున్న తోడేళ్ల కు అడ్డుకట్ట వేయాలని వేడుకుంటున్నారు. చెరువు మట్టిని తీయకుండా తగిన చర్యలు తీసుకోవాలని, లేదంటే తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని స్తానికులు హెచ్చరిస్తున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి



: లచ్చమ్మ గ్రామస్తురాలు

చెరువు పక్కనే మా ఇల్లు ఉంది. మొరం ట్రాక్టర్ల శబ్దానికి రెండు నెలల నుండి నిద్ర కరువైంది. అధికారులు చర్యలు తీసుకోవాలి.

మమ్మల్ని బెదిరిస్తున్నాడు : సందీప్, గ్రామస్తుడు



చెరువు కట్ట ను ఆనుకొని మా ఇల్లు ఉంది. జెసిబి ట్రాక్టర్ శబ్దానికి తమ ఇల్లు మట్టితో దుమ్ముతో నిండిపోతుంది. శబ్దానికి నిద్రపోవడం లేదు. చెరువును అధిక లోతు తీయడం వల్ల రానున్న వర్షాకాలంలో చెరువు నిండితే తమ ఇంట్లోకి నీళ్ల వచ్చే అవకాశం ఉంది. మొరం తీయవద్దని అడిగితే మమ్మల్ని బెదిరిస్తున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు : కండే పోచమ్మ, గ్రామస్తులు



ఇది ఊరా అడివా 3 గోళాల లోతు మొరం తీస్తున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. చెరువు నిండితే ముసలి వాళ్ళం అందులో పడి చావాలా మాకేంటి ఈ పరిస్థితి. మేము ఊరిలో లేమా?ఎవరూ పట్టించుకోరా ? ట్రాక్టర్లు నడవద్దు మొరం తీయొద్దు అని అడిగితే బెదిరిస్తున్నారు. పేదవాడు చనిపోతే బొంద పెట్టడానికి స్థలం లేకుండా లోతుగా తీస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఇండ్ల స్థలాల విషయంలో జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలి

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్

నవతెలంగాణ- హనుమకొండ

ఇళ్ల స్థలాల విషయంలో జర్నలిస్టులకు ఎలాంటి అపోహలు వద్దని అందరూ ఐక్యంగా ఉండి ఇళ్లస్థలాలు సాధించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఇళ్ల స్థలాల గురించి చర్చించేందుకు సోమవారం మధ్యాహ్నం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా బ్యూరో చీఫ్ లు, స్టాఫ్ రిపోర్టర్లతో సమావేశం సిక్స్ మెన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్, టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, కమిటీ సభ్యులు టీయూడబ్ల్యూజే (ఐజేయు) టి యు డబ్ల్యూ జే 143 హన్మకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి వేముల బొల్లారం సదయ్య హజరయ్యారు. ఇంటిస్థలాలు అందించే విషయంలో జర్నలిస్టులకు ఉన్న అనుమానాలను సిక్స్ మెన్ కమిటీని అడిగి నివృత్తి చేసుకున్నారు. పలు విలువైన సలహాలు, సూచనలు అందించారు. అందరి సూచనలను పరిగణనలోకి తీసుకుని ముందుకెళ్తామని సిక్స్ మెన్ కమిటీ హామీ ఇచ్చింది. ఇదే సమయంలో ఎవరికైనా సందేహాలుంటే నేరుగా కమిటీని సంప్రదించాని నిర్ణయించటం జరిగింది. రెండు హౌజింగ్ సొసైటీల బాధ్యులు రేపటిలోగా లిస్టులను ఇవ్వాలని మరోసారి కోరటం జరిగింది. డెస్క్ జర్నలిస్టులు, కెమెరామెన్లు, వీడియో జర్నలిస్టులతో కో-ఆర్డినేషన్ సమావేశాలు ఏర్పాటు చేసి ముందుకువెళ్లాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, రజినీ కాంత్, మెండు రవీందర్, ఎస్ఎస్ రావు, తోట సుధాకర్, పోగాకుల అశోక్, జన్ను స్వామి, కృష్ణమోహన్, పెద్దీష్, రజినీ కాంత్, దొంతు నవీన్, విజేందర్ రెడ్డి, టీవి రాజు, రంజిత్, వాంకే శ్రీనివాస్, కందుకూరి రవీందర్, సాయిప్రదీప్, తిరుపతి రెడ్డి, వేణు, ప్రశాంత్, వేణు ప్రసాద్, రాజేంద్రప్రసాద్, వలిశెట్టి సుధాకర్, శ్రీనివాస్, బీ శ్రీనివాస్, రామారావు, పురుషోత్తం, రాజేంద్రప్రసాద్, విజయభాస్కర్, సాయిప్రదీప్, శ్రీహరిరాజు, అంజన్ రావుతదితరులు పాల్గొన్నారు.





దొడ్డు రకం వడ్లు సాగు చేయొద్దు

జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్

నవతెలంగాణ-టేకుమట్ల

వానకాలం వరి పంట సాగులో భాగంగా దొడ్డు రకమైన 1001 వడ్లను సాగు చేయకూడదని జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సోమవారం మండల రైతు కోఆర్డినేటర్ కూరా సురేందర్ రెడ్డి అధ్యక్షతన రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ హాజరై ఆయన మాట్లాడుతూ రైతులు వరి, పత్తి, మిరప పంట సాగులో స్థానిక వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనలు సలహాలు తీసుకుంటూ పంటలను సాగు చేసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవడం వల్ల రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. మండలంలోని ప్రతి రైతు ఆయిల్ ఫామ్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన రైతు బంధు కార్యవర్గ జిల్లా సభ్యుడు బిక్కినేని సంపత్ రావును సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ హింగే మహేందర్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు పొలాల సరోత్తమ్ రెడ్డి , బిల్లకంటి ఉమేందర్ రావు, ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు, సంగి రవి, వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు అందరూ కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య



నవతెలంగాణ-ములుగు

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ మాదకద్రవ్యాల వైపు ఆలోచన వస్తే మన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ పట్ల ఆకర్షితులు కావద్దని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. సోమవారం జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. సమాజంలో యువత మంచి, చెడు తెలుసుకుని క్రమశిక్షణతో మెలగాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు. చిన్నపిల్లలు సెల్ ఫోన్ వాడకం పెరగడం వల్ల ఆలోచనా విధానం మారిపోతుందని, దీనివల్ల అనేక నష్టాలు వస్తున్నాయని అన్నారు. ప్రతి ఇంట్లో పిల్లల ఫోన్ వాడకం పై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. యువత డ్రగ్స్‌తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని అన్నారు. భాస్కర, వేమన, సుమతి శతకాల వలన పిల్లలలో మంచి పరివర్తన, ఆలోచనా విధానం వస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ, డ్రగ్స్ నివారణ కోసం రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించి విద్యార్థులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డీఎస్పి రవీందర్, డిడబ్లువో ఈపి ప్రేమలత జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుండి భారీ ర్యాలీతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. డీఆర్‌ఓ రమాదేవి, జెడ్పీ సీఈవో ప్రసూనరాణి, జిల్లా వైద్యాధికారి అప్పయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తుల రవి, జిల్లా మార్కెట్ అధికారి సుచరిత, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్దార్ సింగ్, వెటర్నిటీ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా మహిళా సంక్షేమశాఖ అధికారి ప్రేమలత, జిల్లా విద్యుత్ శాఖ ధికారి నాగేశ్వరరావు, డిపిఆర్ఓ రఫిక్, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్ భూతాన్ని తరిమి వేయాలి

సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

డ్రగ్స్ భూతాన్ని తరిమివేయాలని సీనియర్ సివిల్ జడ్జి కే జయరాం రెడ్డి అన్నారు. అంతర్జాతీయా మాదక ద్రవ్యాలు నివారణ మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. సీనియర్ సివిల్ జడ్జి కే జయరాం రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... జడ్జిలు అంటే కేసులు పెట్టడం, జైలు కు పంపడం అని మాత్రమే అందరికి తెలుసు, కానీ న్యాయసేవాధికార సంస్థ ఏర్పడినప్పటినుండి ప్రజలతో మమేకం అవ్వడం జరుగుతుందని తెలిపారు. అక్రమ సంపా దనకు అలవాటు పడిన డ్రగ్స్ అమ్మకం దారులు ప్రజలపై ఈ భూతాన్ని రుద్దుతున్నారని అలంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థి దశలో యువకులు చెడు అలవాట్లకు చేరువయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా మసులుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలు కొనే వారు అమ్మేవారు ఎవరైనా ఉంటే వారి వివరాలను రహస్యంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థకు లేదా పోలీసులకు తెలియజేయాలని అన్నారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ యెస్. రాంచందర్‌రావు మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడితే మనిషి కంట్రోల్ తప్పుతాడని అన్నారు. విచక్షణ జ్ఞానాన్ని అందరూ కలిగి వుండాలని సూచించారు. మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అక్షయ , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రియాంక , సీనియర్ న్యాయవాది మధు ,బల్ల మహేందర్, న్యాయవాదులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతి కేసు విషయంలో సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలిస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ కృషి చేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. షీ టీమ్స్ ,సైబర్ క్రైమ్స్, అక్రమ మానవ రవాణా వంటి అంశాలపై అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదిలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు .సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విధుల పట్ల నిబద్ధతతో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ నేరస్తులకు శిక్ష పడేలా చేస్తూ, బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా పని చేయాలని అన్నారు. విధులు పట్ల అలసత్వం వహిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు ప్రజాదివాస్‌లో భాగంగా వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ వి. శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం, డిఎస్పీలు ఏ రాములు, జి రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి కిషోర్ కుమార్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

కష్టపడి పని చేయండి.. గెలిచేది మనమే..

కాంగ్రెస పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి
-గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

వచ్చే నాలుగు నెలలు కష్టపడి పని చేయండి.. దేశంలో, రాష్ట్రంలో గెలుపొందేది మనమేనని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన పట్టణంలోని 30 వార్డులకు చెందిన ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ వచ్చే అన్ని ఎన్నికల్లో గెలిచి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీనేనని, వచ్చే నాలుగు నెలలు కష్టపడితే భూపాలపల్లిలో అత్యధిక మెజారిటీతో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టించి పని చేసే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ఇచ్చిన హామీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏం ప్రగతి సాధించారని దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి అధికారం చేపట్టేందుకు కృషి చేయాలని దిశా నిర్దేశనం చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, సీనియర్ నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ఐఎన్టియుసి నాయకులు జోగ బుచ్చయ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు పొనగంటి శ్రీనివాస్, గజవెల్లి అర్జున్, అమ్మనవేణి సంపత్ రావు, కోశాధికారి వెంకీ యాదవ్, బిసి సెల్ అర్బన్ అధ్యక్షుడు గురిజాల రవి, ఎస్సీ సెల్ పట్టణ ప్రెసిడెంట్ బౌతు రమేష్, ప్రధాన కార్యదర్శులు మహేష్ రెడ్డి, స్వామి, భూమయ్య, శ్రీనివాస్, అనిల్ గౌడ్, వెంకన్న, ఖాసిం, సదానందం, నరేష్, సుభాష్, గోపి లతో పాటు 30 వార్డుల అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఉన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కారించాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-మహాదేవపూర్

పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలని కోరుతూ సోమవారం స్థానిక తహశీల్దార్ మాధవి కు మహాదేవపూర్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం వినతిపత్రం సమర్పించింది. పెన్షనర్లు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి లక్షల బిల్లులు చెల్లించలేకపోతున్నామని, వెంటనే 1వ పిఆర్‌సికి అనుగుణంగాపెన్షనర్ల మూలవేతనం నుండి1శాతం మినహాయించి ఈహెచ్ఎస్ అమలు చేయాలని సంఘం నాయకులు కోరారు. ప్రతి నెల 1తేదీన పెన్షన్లు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న పెన్షనర్ల బిల్లులు చెల్లించాలని కోరారు. జీవన వ్యయాలు పెరిగినందున పెన్షనర్లకు కనిష్ఠంగా రూ.30 వేల వరకు పెంచాలని పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలోవిశ్రాంతి ఉద్యోగులు విక్రమ్ సింగ్, సత్యనారాయణ రెడ్డి, వెంకటయ్య, అంకన్న పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తీర్చేందుకే బోరు బావి

సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కర్ రావు



నవతెలంగాణ-గణపురం

నీటి ఎద్దడి తీర్చేందుకే గ్రామంలో బోరుబావి వేయించినట్లు పరశురాంపల్లి సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కరరావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పరశురాంపల్లి శివారు రవి నగర్ గ్రామంలో బోరుబావి వేయించి మోటర్ ను బిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఉద్దేశంతో ఈ బోరుబావిని వేయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు. కొమురయ్య. సురేష్. తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.



అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం

బీజేపీ పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అమరుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని,1200 మంది తెలంగాణ అమరుల సమాధులపై కేసీఆర్ కుటుంబం రాజ్య మేలుతుందని బిజెపి పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి అన్నారు. ఇంటింటికి బీజేపీ" కార్యక్రమంలో భాగంగా సోమవారం భూపాల పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20 వ వార్డు శాంతినగర కాలనీలో బిజెపి పట్టణ అధ్యక్షుడు సామల మధూసూధన్ రెడ్డి శక్తి కేంద్రం ఇంచార్జి , రాష్ట్ర దళిత మొర్చ అధికార ప్రతినిధి బట్టు రవి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సేవా,సుపరిపాలన, పేదల సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. శాంతినగర్ కాలనీలో 100కుటుంబాలను కలిసి కరపత్రాల డోర్ స్టిక్కర్లు అంటించి ప్రతి ఒక్కరి మొబైల్ నుండి 9090902024 నంబర్‌కి మిస్ కాల్ ఇప్పించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహాజన్ సంపర్క్ అభియన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల22 నుండి 30 వరకు ప్రతిరోజు బూత్ పరిధిలో 100 కుటుంబాలను కలిసి మోదీ గారి 9ఏండ్ల పాలనలో సాధించిన అద్భుతాలను రామ మందిర నిర్మాణం 370 ఆర్టికల్ త్రిబుల్ తలాక్ ఇలా చెప్పుకుంటూ పోతే చానా ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక హామీలు ఇచ్చి విస్మరించారని ఆరోపించారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అందుకు ప్రజలు రాబోయే ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేయాలని, తెలంగాణ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతో సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓబిసి అధ్యక్షుడు దొంగల రాజేందర్, అర్జున్ ఉపాధ్యక్షులు తోట ఓదెలు, కాజీపేట భద్రయ్య, కోరే సుధాకర్, నరేష్ మామిడి రమేష్ ,హరిష్ తదితరులు పాల్గొన్నారు.



అధికారికి సన్మానం

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

ఈ నెలాఖరులో పదవి విరమణ పొందుతున్న కే. కొండయ్య జీఎం (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్)కు జీఎం బళ్లారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతనుద్దేశించి జీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. సంస్థకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీత మాట్లాడుతూ సంస్థలో తను వివిధ హెూదాలలో పనిచేశానని, అందరూ తనకి సహాయ సహకారాలు అందజేశారని వారికి, తనకు సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం వెంకటయ్య ఏజీఎం ఎస్ జోతి, ఏఏ స్ఓ జీఎల్ ప్రసాద్, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ ఎన్వి రావు, కేటికే ఓసి టు పిఓ వెంకట్రాంరెడ్డి, కేటికే ఓ సి త్రీ పిఓ రాజశేఖర్, ఎన్విరాన్మెంటల్ అధికారి కష్ణ ప్రసాద్, ఐటి మేనేజర్ రజనీ పాల్గొన్నారు.



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగల మల్లయ్య

నవతెలంగాణ-తాడ్వాయి

రైతు సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగల మల్లయ్య అన్నారు. వానాకాలం రైతుబంధు నిధులు ఖాతాలలో జమ కావడంతో సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకం కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దండగల మల్లయ్య మాట్లాడుతూ జూన్ 26 నేటి నుంచి వానాకాలం పంట పెట్టుబడి కింద రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ కావడంతో రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. రైతు సంక్షేమ విషయంలో, పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నంబర్వన్గా నిలిచిందని పేర్కొన్నారు. త్వరలో పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, పట్టాల పంపిణీ అనంతరం పోడు రైతులకు కూడా రైతుబంధు సాయం అందించాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రమణయ్య, బంధాల సర్పంచ్ ఊకే మోహన్ రావు, మాజీ మండల అధ్యక్షులు రాజశ్రీ, డైరెక్టర్ లింగ చారి, నాయకులు పిన్నింటి యాదిరెడ్డి, కాయం ఎల్లయ్య, చిరంజీవి, ఆలేటి ఇంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి, వసంతరావు, బందెల తిరుపతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో విద్యుత్ సమస్య పరిష్కరించాలి

విద్యుత్ శాఖ అధికారికి సీపీఐ(ఎం) వినతి



నవతెలంగాణ-వాజేడు

గోదావరి వరద ముంపు ప్రాంతాలలో ఎత్తు పోల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్య పరిష్కరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్‌శాఖ అధికారి ఏఈకి వినతిపత్రాన్ని అందజేశారు. వాజేడు మండల సబ్ స్టేషన్ పరిధిలో వాజేడు నుండి పెద్దగొల్లగూడెం వరకు, ధర్మవరం సబ్ స్టేషన్ పరిధిలో చంద్రుపట్ల, కష్టాపురం, కడెకల్, గ్రామాలకు వెళ్లే విద్యుత్ లైన్ గోదావరి వరద ముంపుకు గురై మునిగిపోతున్నాయన్నారు. చంద్రుపట్ల, పేరూరు రోడ్డు లోని, నల్లవాగు బ్రిడ్జి వద్ద కరెంట్ స్తంబాలు మునిగిపోయి ముంపు ప్రాంతాల గ్రామాలకు రోజుల తరబడి విద్యుత్ అంతరాయం కలిగి ప్రజలు ఇబ్బందులకు గురౌతు న్నారని అన్నారు. ఎత్తుతో కూడిన కరెంట్ పోల్స్ వేసి ఎత్తు పెంచాలని అన్నారు. సమస్య పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు గుగ్గిళ్ల దేవయ్య, బచ్చల కష్ణబాబు, బోడెబోయిన వెంకటమ్మ తదితరలు పాల్గొన్నారు..

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

సమాజం లో చట్టాలపై అవగాహన కల్పించడానికే ఈ న్యాయ విజ్ఞాన సదస్సులు సీనియ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి మాధవి



నవతెలంగాణ-ములుగు

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సమాజంలో చట్టాల పై అవగాహన కల్పించడానికే ఈ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని సీనియ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి మాధవి అన్నారు. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ సూచనలు మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ములుగు ఆధ్వర్యం లో సోమవారం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, స్కూల్ బండారుపల్లి లో నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టి మాధవి పాల్గొని మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలను తీసుకోవడం వల్ల కలిగే నష్టాలను యువతకు వివరించారు. యువత మత్తుకు ఒక్కసారి బానిసైతే చాలా దుష్ప్రభావాలు ఉంటాయని, మత్తు బారిన పడి ఎంతోమంది చిక్కుల్లో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. దేశ ప్రగతి యువత మీదనే ఆధారపడి ఉంటుందని,అందులో భాగంగానే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం అమత రెడ్డి, ములుగు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వేణుగోపాల చారి, ప్రధాన కార్యదర్శి మేకల మహేందర్, ఏజిపి బాలుగు చంద్రయ్య,ములుగు,న్యాయవాదులు,చేలుమల్ల రాజేందర్, కొండి రవీందర్ ఎమ్.విజయ్ కుమార, ఓ. రాజేందర్, కె. ప్రణయ్ ప్రసాద్, మేకల అశోక్, టీఎస్. ఆర్జెసి అండ్ స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే రైతులకు సంక్షేమ, సబ్సిడీ పథకాలు

రైతుబంధుతో బీఆర్ఎస్ ప్రభుత్వం దగా మంథని ఎమ్మెల్యే శ్రీదర్ బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పాలనలో రైతులకు అనేక సంక్షేమ,సబ్సిడీ పథకాలు అందాయని,బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో రైతులకు సంక్షేమ పథకాల్లో ఎగనామం పెట్టి దగా చేస్తోందని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అంశాన్ని ముందు పెట్టి రైతులకు అందాల్సిన ఇన్‌పుడ్ సబ్సిడీ, బీసీలకు 90 శాతం, ఎస్సి,ఎస్టీలకు 100శాతం సబ్సిడీలో ఇచ్చే డ్రిప్, వివిధ సహకార బ్యాంకుల ద్వారా చిన్నకారు, సన్నకారు రైతులకు వడ్డీలు లేని రుణాలు,సబ్సిడీలో వ్యవసాయ పరికరాలు అందిం చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అరుగాలం రైతులు కష్టపడి ధాన్యం పండిస్తే కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై క్వింటాల్ ధాన్యానికి 5 నుంచి 10 కిలోల కోత విధించి రైతులను నిలువునా ముంచారని మండిపడ్డారు.రైతుబంధు పేరుతో రూ.5వెలు ఇచ్చి ధాన్యం తరుగు,ఎరువుల ధరలు పెంపు,ధాన్యానికి కనీస మద్దతు ధరలు లేకపోవడంతో ఎకరాకురూ.20 నుంచి రూ.25వేలు వరకు నష్టం వాటిల్లుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర, గోదాముల్లో, స్టాక్ వార్డుల్లో ధాన్యం భద్రత, ముఖ్యంగా రైతు డిక్లరేషన్ ముందే ప్రకటించెదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాస్ రెడ్డి,సర్పంచ్ రాజు నాయక్, కిషన్ నాయక్,రాజా సమ్మయ్య పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె నోటీస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని గ్రామ పంచాయితీ ల సిబ్బంది సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కు సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడుతూ ఎన్నో ఎన్నో సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో గ్రామపంచాయతీలో పనిచేస్తున్నామన్నారు. కానీ ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బందిని పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం పెట్టే పనులు పల్లె ప్రగతి హరిత హారం వారోత్సవాలు మరికొన్ని పనులు చేపడుతున్నామని అన్నారు. కానీ, ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకుండా ఉండడం వల్ల తమ కుటుంబం గడవడం లేదనిఅన్నారు.



ఎన్నోసార్లు మంత్రులకు అధికారులకు మొకరిల్లి దరఖాస్తులు పెట్టడం జరిగిందన్నారు. కానీ గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బందిని పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నివేదిక సమ్మెకు దిగడం జరిగిందన్నారు. ఆ కారణంగా నేడు గోవిందరావుపేట మండలంలోని ఎంపీ డీవో కార్యాలయం ముందు ఎంపీడీవోకి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తండా కుమార్ మండల ప్రధాన కార్యదర్శి దుస్స సతీష్ మండల గౌరవ అధ్యక్షులు దొంగరి ఉప్పలయ్య, మండల ఉపాధ్యక్షులు అన్నమల్ల వెంకన్న, సీతయ్య సాంబయ్య, అశోక్, శివ జన్ను సమ్మక్క, సప్పిడి నర్సమ్మ, ఇల్లందులో రజిని దర్శనాలు ఎల్లమ్మ ఇతరాలు పాల్గొన్నారు.

ఈవీఎంలను జిల్లా కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ-ములుగు

ఈవీఎంల ను మొదటి స్థాయి తనిఖీని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య సోమవారం రెవిన్యూ అదనపు కలెక్టర్ వైవి గణేష్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి, కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు, ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వివి ప్యాడ్) యొక్క మొదటి-స్థాయి తనిఖీ (ఎఫ్ఎల్సి) ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి స్థాయి తనిఖీ, వివిప్యాట్ (బ్యాలెట్ రహిత ఓటింగ్ విధానాన్ని ఉపయోగించి ఓటర్లకు అభిప్రాయాన్ని అందించే పద్ధతి) ప్రతి ఉప-ఎన్నికలు, సాధారణ ఎన్నికలకు ముందు చేయబడుతుందని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పటిష్ట భద్రత తో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడానికి ముందు మొదటి స్థాయి తనిఖీ పూర్తి చేయాలని అన్నారు. ఈ ప్రక్రియలో అడ్రస్ ట్యాగ్‌లు, బ్యాలెట్ పేపర్‌లను తొలగించడం, కంట్రోల్ యూనిట్‌లోని సూపర్ స్విచ్లన్‌లను శుభ్రపరచడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల బ్యాలెట్ యూనిట్ మునుపటి పోల్ డేటాను క్లియర్ చేయడం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. వీటితోపాటు, క్యారీయింగ్ కేసులు, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, కనెక్టింగ్ కేబుల్, కనెక్టర్, లాచెస్‌ల యొక్క భౌతిక ధవీకరణ ఎటువంటి విఘాతాలు లేకుండా నిర్ధారించడానికి చర్యలు తీసుకోనున్నట్లు వారు అన్నారు. ఈ ప్రక్రియ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు చేపట్టబడునని, జులై 6 లోగా పూర్తికి కార్యాచరణ చేసినట్లు జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిదులు కాంగ్రెస్ బి రమేష్, బీజేపీ భాస్కర్ రెడ్డి, టీఆర్ఎస్ గోవింద నాయక్, సిపిఎం రాజేందర్, సీపీఐ మల్లికార్జున్, వైఎస్ఆర్పిపి తిరుపతి, బీఎస్పీ నరేష్ కుమార్, తహసిల్దార్ ఎం సత్యనారాయణ స్వామి, కలెక్టరేట్ పరిపాలన అధికారి యన్.విజయభాస్కర్, డిప్యూటి తహసిల్దార్లు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ ఉపకరణాల అద్దె కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల కేంద్రంలోని వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో వ్యవసాయ ఉపకరణాల అద్దె కేంద్రం(సి హెచ్ సి సెంటర్)ను సోమవారము జెడ్పీటీసీ జోరుక సదయ్య, వైస్ ఎంపీపీ పొలినేని రాజేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ ఉపకరణాలు కొనుగోలు చేయలేని సన్న చిన్న కారు రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలల్లో పనుల కోసం మండల సమాఖ్య ద్వారా అందిస్తున్న ఈ వ్యవసాయ



ఉపకరణాల అద్దె కేంద్రం సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోటే ధర్మారావు,ఎంపిటిసి ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు బి. మంజుల, మండల సమాఖ్య కార్యదర్శి కే శోభ కోశాధికారి శిరీష, ఫార్మ్ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ రవి, ఏపిఎం రవివర్మ, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ ప్రవీణ్, శ్రీనివాస్, బాబురావు, వివిధ గ్రామాల సర్పంచులు ఆయా గ్రామాల గ్రామ సంఘాల ప్రతినిధులు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



బ్రాహ్మణపల్లిలో ఫీవర్ సర్వే

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలం లోని బ్రాహ్మణ పల్లి గ్రామం లోసోమవారం డాక్టర్ జగదీష్, మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేషన్ చేసి ఈ వర్ష కాల సీజన్లో మలేరియా, డెంగీ, చికెన్ గున్య, మెదడువాపు డయేరియా తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చుసుకొని, దోమలు పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో హెల్త్ అసిస్టెంట్ అడప రాజ రమణయ్య, ఏఎన్ఎం హేమలత, ఆశా వర్కర్ ప్రేమలత పాల్గొన్నారు.



కాచి చల్లార్చిన నీరు మాత్రమే తాగలి : డాక్టర్ సందీప్

నవతెలంగాణ -మహాముత్తారం

పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి చల్లార్చిన నీరు మాత్రమే త్రాగాలని స్థానిక పిహెచ్‌సీ డాక్టర్ సందీప్ అన్నారు. సోమవారం మండలం లోని ప్రేమ్ నగర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వ హించారు. గ్రామం లోని 13 మందికి రక్త పరీక్షలు చేశారు.. మొత్తం 49మందికి ఒపీ చూసి మందులు ఉచితంగా పంపిణి చేశారు. అనంతరం ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిడమిక్ సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్, టీమ్ సభ్యులు పరమెష్ , సతీష్, గోపి కష్ణ, హెల్త్ అసిస్టెంట్ రవీందర్ ,ల్యాబ్ టెక్నిషన్ సాగర్, ఏఎన్ఎం సులోచన,ఆశ వర్కర్ సుజాత పాల్గొన్నారు.



విద్యా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-వాజేడు

వెల్ విజన్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాజేడు మండలం మొట్లగూడెం గిరిజన వికాస విద్యా కేంద్రం లోని విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, పలకలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధి కుమ్మరి రాంబాబు మాట్లాడుతూ వెల్ విజన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత కందుల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భారత రిజర్వేషన్ల పితామహుడు "ఛత్రపతి సాహు మహారాజ్"149వ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమము నిర్వహించామని తెలిపారు. మానవ అభివృద్ధికి విద్యఅభ్యాసం అతి ముఖ్యమైనదని, వెల్ విజన్ సేవ ఫౌండేషన్ విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ జనగం కేశవరావు, సేవా సంస్థ సభ్యులు ప్రేమ కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ భూపతి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, ఉపాధి అవకాశాలు లేవు

రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే గెలుపు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ-ములుగు

నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, ఉపాధి అవకాశాలు లేవవని, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ధీమా వ్యక్తం చేశారు.ములుగు జిల్లా కేంద్రంలో ములుగు మండల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పైడాకుల అశోక్ హాజరై మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో యువత పరిస్థితి దారుణంగా తయారైందని అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా, నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి కెసిఆర్ మోసం చేశాడన్నారు. సోనియమ్మ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే, నిధులు, నీళ్ళు, నియామకాల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసింది కెసిఆర్ అన్నారు. ముఖ్యంగా దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇంటికొక ఉద్యోగం, కేజీ టూ పీజీ ఉచిత నిర్బంద విద్య, రైతు రుణమాఫి, రైతులకు పంట రుణాలు, రైతులకు పట్టాలు, పోడు భూములకు పట్టాలు, గిరిజన, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్, నిరుద్యోగ భృతి లాంటి పథకాలు ఇస్తానని నమ్మించి తెలంగాణ ప్రజల గొంతు కేసీఆర్ కోశారన్నారు. నిరుద్యోగులందరికీ



నిరుద్యోగ భతి హామీని నెరవేర్చకుండా యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడారని అన్నారు. విద్యార్థులకు ఫీజ్ రీ - ఇంబార్సుమెంట్ ఇవ్వకుండా విద్యార్థుల ఉన్నత చదువులను కూడా నాశనం చేశారని అన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానని చెప్పి తొమ్మిది ఏండ్లు అయిన ఇప్పటికీ ఇండ్లు ఇవ్వక పేదలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ఇప్పటికీ అయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు మోసపూరిత వాగ్దానాలను నమ్మే స్థితిలో లేరని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఋణం తీర్చ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే రైతులకు 2లక్షల రుణమాఫి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, అర్హులైన పేదలకు 5లక్షల రూపాయలతో ఇండ్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉద్యోగ నోటిఫికేషన్లు, తెలంగాణ ఉద్యమ కారులకు పెన్షన్లు, యువతకు ఉపాధి అవకాశాలు, పంటకు గిట్టుబాటు ధర, నిరుద్యోగ భతిలాంటి పథకాలతో పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తాం అని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్, యాసం రవి కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, శర్పొద్దిన్, గంద్రత్ విజయాకర్, చింతనిప్పుల బిక్షపతి, ఎల్లావుల అశోక్, ఓం ప్రకాష్, జగ్గాని రఘువీర్, జక్కుల సాంబయ్య, బొడ రఘు, ఓడ రాజు, సర్వర్, సలీం, జాఫర్, బోడ సతీష్, ఓరుగంటి అనీల్, కష్ణ, ఉస్మాన్, లారా, మౌలానా, సహకార సంఘం డైరెక్టర్ బోయిని రాజు, గందే శ్రీను, బైకాని మధు, గొర్రె రాహుల్, గుండెబోయిన రమేష్, చందు, ఓంకార్, నిరంజన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల ప్రధాన సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-వరంగల్

చాలాఏళ్ల నుండి ఉంటున్న పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెంచిన రాష్ట్ర కార్యదర్శి తీరువరంగం ప్రభాకర్ అన్నారు. వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ప్రావిణ్యకు పెన్షనర్ల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయిలో ఈహెచ్ఎస్ వెంటనే అమలు చేయాలని, 2వ పీఆర్సీ నియమించి 2023 జూలై 1 నుండి వెంటనే ఐఆర్ ప్రకటించాలని, కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లతో సమానంగా డీఆర్‌లు అమలు చేయాలన్నారు. పెన్షనర్ల కమ్యూటేకేషన్ రికవరీ 12 ఏళ్లకుదిరించాలని, నెలల తరబడి ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ లను వెంటనే చెల్లించాలన్నారు. రూ.2.20 లక్షల పెన్షనర్లపైన ఉన్న రాష్ట్రంలో ఉద్యోగ సంఘాలకు టిఎస్‌జిఆర్‌ఈఏ గుర్తింపునివ్వాలని కోరారు.

నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో తరాలపెల్లి గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లందుల సంతోష్ స్వగ్రహంలో ఎన్నారై కూనిశెట్టి సునీల్ కుమార్, నిట్ వరంగల్ రిటైర్డ్ ప్రొఫెసర్ సుబ్బారావు ల సహకారంతో 15 మంది నిరుపేద కుటుంబాలకు వెయ్యి రూపాయల విలువ గల నిత్యవసర సరుకులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ మాట్లాడుతూ దాతల సహకారంతో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని.15 మంది నిరుపేద కుటుంబాలకు 1000 రూపాయలకు విలువగల నిత్యావసర వస్తువులైన బియ్యం నూనె కందిపప్పు గోధుమపిండి తదితర వస్తువులు పంపిణీ చేయడం జరిగిదన్నారు.

ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, దండిగం సతీష్ కుమార్ యాదవ్, నీలం వేణు యాదవ్, సంగి రవి కుమార్ యాదవ్, మానుపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

28న జరిగే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న ఏకశిలా పార్క్ ఎదురుగా నిర్వహించే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున పిలుపునిచ్చారు. సోమవారం ఏఐఎఫ్‌డిఎస్ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు వద్ద గోడపత్రికల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ మాస్ సావిత్రి మాట్లాడుతూ 2009 సంవత్సరంలో తీసుకువచ్చిన విద్యాహక్కు చట్టం ప్రకారం కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజులో 25శాతం ఫీజురాయితీ, జర్నలిస్టుల పిల్లలకి 50శాతం ఫీజు మాఫీ, ఎలాంటి అనుమతి లేకుండా అడ్మిషన్ తీసుకొని పాఠశాలలు నడిపిస్తున్నటువంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో బుక్స్ స్టాల్స్ ను నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి కనీస అవసరాలైన మరుగుదొడ్లు, మంచినీరు, బెంచీలు, కరెంటు తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలలని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, నాన్ టీచింగ్, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 28న ఏకశిలా పార్కు వద్ద నిర్వహించే నిరాహార దీక్షకు విద్యార్థులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ హనుమకొండ జిల్లా నాయకులు గాయి రామ్ మోహన్, మధు, రాము, మోహన్ సాయి, సన్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన వినతులను కలెక్టర్ ప్రావీణ్యం స్వీకరించారు. ప్రజావాణికి వచ్చిన వినతులు ఇలాఉన్నాయి. పోగుల రాజయ్య వయస్సు 80 ఏళ్లు చాలాసార్లు పింఛన్ కు దరఖాస్తు చేసుకున్న ఇంతవరకు పింఛన్ రావట్లేదు. అదేవిధంగా 60 ఏళ్ల నమ్మిండ్ల మల్లేశం పలుమార్లు పింఛన్లు కోసం వినతిపత్రాలు ఇచినా అధికారులు పట్టించు కోవడంలేదు అని తెలిపారు . అదేవిధంగా మంద ఆనందం 63 ఏళ్లు ఉన్నా పింఛన్ రావడంలేదని తమగోడును విలపించారు ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని పింఛన్ మంజూరు చేయాలని తెలిపారు. ఎంజీఎంలో బిఎస్‌నర్సింగ్ హాస్టల్ డ్రైనేజీ లీక్ కావడంతో దుర్వాసన వెదజల్లుతున్నది తద్వారా విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్నామని, వెంటనే హాస్టల్ ను మరమ్మతులు చేయాలి లేదా మరొక భవనాన్ని హాస్టల్ కోసం ఇవ్వాలని తెలిపారు.వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీవత్స,ఆర్డీవో మహేందర్‌జీ, వృద్ధుల, వికలాంగుల సంక్షేమం జిల్లా అధికారి శారద తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలో ప్రజావాణికి 109 దరఖాస్తులు

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ రిజ్వాన్ బాషా అన్నారు. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 109 వినతులను బాధితులు అందజేశారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణిని పురస్కరించుకొని ఎన్నడు లేని విధంగా ప్రజావాణి కార్యక్రమానికి బాధితులు భారీగా తరలివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని బల్దియా కమిషనర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు:ఇంజనీరింగ్ విభాగానికి 17,డిజాస్టర్ మేనేజ్మెంట్ కు 1, హెల్త్, సానిటేషన్10,ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)24,టౌన్ ప్లానింగ్48, వాటర్06, ఎలక్ట్రికల్ 03, మొత్తం 109 స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఇన్చార్జ్ అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణ రావు, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సీహెచ్ఓ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజీస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ జోనా తదితరుల అధికారులు పాల్గొన్నారు.

సాగు భూముల విషయంలో లొల్లి

హర్జ్య తండాలో వ్యక్తులపై చెప్పులతో దాడి



నవతెలంగాణ-సంగెం

సాగు భూములను కబ్జా చేయడానికి వస్తున్నారనే ఆగ్రహంతో రైతులు తమ పంట పొలాల వద్దకు వచ్చిన కొందరు వ్యక్తులను అడ్డుకొని ఆగ్రహంతో వెళ్లగొట్టిన సంఘటన గీసుకొండ మండలం కొమ్మాల, మచ్చాపూర్ గ్రామాల మధ్యలోని హర్జ్యతండాలో చోటు చేసుకుంది.తమ పొలాల వద్దకు రావద్దని రైతులు పలు మార్లు విన్నవించుకున్న వినకుండా కొందరు వ్యక్తులు వస్తున్నారని ఆరోపించారు. సోమవారం భూముల వద్దకు వచ్చి వ్యక్తులు బెదిరించే ప్రయత్నం చేయడంతో ఆగ్రహంవ్యక్తం చేసిన రైతులు, మహిళలు చెప్పులతో దాడికి ప్రయత్నించారు. జిల్లాలో ఈ సంఘటన సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

ఎమ్మెల్యే అనుచరులే అని దుర్భాషలాడుతూ సాగుభూముల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భూముల వద్ద నుంచి వెళ్లిపోయే వరకు వ్యక్తులను వెంబడించారు.

భూమి విషయంలో మాకు ఎలాంటి సంబంధం లేదు : ఎమ్మెల్యే

భూమి అమ్మినవారితో, కొన్నవారితో మా పార్టీకి గాని, నాకు గాని ఎలాంటి సంబంధం లేదు. కావాలని ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. వీడియోలో చూపిన వ్యక్తులలో ఎవరు పార్టీకి పనిచేసే కార్యకర్తలు గాని, ప్రజా ప్రతినిధులుగాని లేరు. మాట్లాడే వ్యక్తి గతంలో కొండా మురళి అనుచరుడిగా పనిచేశాడని తెలుస్తుంది. అందువల్లనే అతను కావాలని వీడియోలో నా పేరును ప్రస్తావించాడు.ఆ భూమి కొనుగోలు విషయంలో గానీ,లావాదేవీల విషయంలో గానీ మాకు ఎలాంటి సంబంధం లేదు.



అశ్రునయనాల మధ్య ముగిసిన అంత్యక్రియలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వనదేవతల దైవదర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఆదివారం వరంగల్-భూపాలపట్నం హైవేపై పత్తిపాకక్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మతి చెందిన నరసింహస్వామి (52), సాంబరాజు (40), ఆకాంక్ష (26), లక్ష్మీప్రసన్న (6) అంత్యక్రియలు సోమవారం కాశిబుగ్గలోని వీకర్స్ సెక్షన్ కాలనీలో అశ్రునయనాల మధ్య ముగిశాయి. ఎంజీఎంలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వీకర్స్ సెక్షన్ కాలనీలోని వారి ఇంటికి తీసుకువచ్చారు. దీంతో కాశిబుగ్గ ప్రాంతంతో పాటు చుట్టుపక్కల కాలనీ నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నీటిపర్యంతమయ్యారు. ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందడం పలువురిని కంటతడి పెట్టించింది. మృతుల కుటుంబాలకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ రూ.25వేలు, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ రూ.15వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

మాదకద్రవ్యాలకు యువత బానిసకావద్దు : ఎస్ఐ



నవతెలంగాణ-శాయంపేట

మాదకద్రవ్యాలకు యువత బానిస కావద్దని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. వరంగల్ సిపి ఆదేశాల మేరకు శాయంపేట పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు నాశనం కావద్దని విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి : డీఈ



నవతెలంగాణ-హసన్‌పర్తి

సబ్ స్టేషన్ పరిధిలోని విలీన గ్రామాల విద్యుత్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి పనుల వేగవంతానికి కృషి చేయాలని విద్యుత్ డీఈ సౌమ్యనాయక్ ఆదేశించారు. గ్రేటర్ 66వ డివిజన్ పరిధి హసన్‌పర్తిలోని పోతన స్కూల్ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, వ్యవసాయ భూముల సమీపంలోని విద్యుత్ లైన్‌ల పునరుద్ధరణ, ట్రాన్స్‌ఫార్మర్‌ల పరిస్థితిని, హసన్‌పర్తిలోని ఉమ్మడి స్మశాన వాటికకు నూతన విద్యుత్‌లైన్ ఏర్పాటు పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కారిస్తామని, సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ వినియోగ దారుల సంక్షేమమే లక్ష్యంగా విద్యుత్ సిబ్బంది పనిచేస్తారని తెలిపారు. విద్యుత్ వినియోగంలో ఎటువంటి అవంతరాలు లేకుండా వినియోగదారులకు సేవలు అందేవిధంగా అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఏడీ వెంట బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఏడీ గంగారెడ్డి, ఏఈ మంగమ్మ, సబ్ ఇంజనీర్ శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, లైన్‌మెన్ రాజేందర్, అసిస్టెంట్ రాజుకుమార్, వాజీద్, రాజు, గుండమీది రాజేందర్, నేదునూరి కోటేశ్వర్‌రావు సిబ్బంది ఉన్నారు.

వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-వరంగల్

వర్షాకాలం నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యలయం సమావేశ మందిరంలో మాన్ సూన్ ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవం తంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకా లం నేపద్యం లో బల్దియా వ్యాప్తంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న వార్డు లపై జాబితా తయారుచేసి సిద్ధం గా ఉండాలని, వర్షాకాలం నేపథ్యంలో సమ యానుకూల స్పందన తో పాటు మాన్ పవర్ సిద్ధంగా ఉన్నప్పుడే వరద లను అరికట్టడం సాధ్యమని, ఇటీవల నగర పర్యటనకు విచ్చేసిన పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశం మేరకు వర్షాకాలం, ఎన్నికల విధులు అత్యంత బాధ్యతతో నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించడం జరిగిందని, ప్రస్తుత నేపథ్యంలో వర్షాకాలంలో వచ్చే వరదలను ఎదుర్కోవడానికి బల్దియా తరపున వివిధ విభాగాల సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ టీమ్ లను ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించడం జరిగిందని, ఎఫ్‌టీఎల్ ప్రాంతాల వార్డు లకు కేటాయించిన టీమ్‌లు ముందస్తు సన్నద్ధత తో ఉండాలన్నారు.

ప్రమాదాలను పసిగట్టి అక్కడ ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని,అర్బన్‌షెల్టర్ హోంలకు తరలించేలా చూడాలని,అవసరం ఐతే ప్రధా న కార్యాలయం నకు తరలించాలని వారికి తాత్కా లిక ఆవాసాలు ఏర్పాటు చేయాలని, ఓపెన్ ప్లాట్లుఉన్న వారి సమాచారాన్ని అందజేయాలని, వారికి ఈ నెల 30 లోగా నోటీసులు అందజేసేలా చూడాలని, నగర వ్యాప్తంగా 291 శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలను గుర్తించడం జరిగిందని వారికి నోటీసులు కూడా అందించడం జరిగిన తరుణం లో అట్టి నిర్మాణాలకు ప్రమాద సూచికల బోర్డ్ లను ఏర్పాటు చేయాలని, నాలాల్లో డీ-సిల్టింగ్ ప్రక్రియ జరగాలని,ప్రాంతాల వారీగా వింగ్ అధికారులు పర్యవేక్షించి నాలుగురోజుల్లో ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, మాన్ హెూల్స్ క్లీనింగ్ తర్వాత మార్కింగ్ చేయాలని ఆదేశించారు.

జవాన్ లు విధులు నిర్వహిస్తున్న ప్రాంతం లో ఎన్ని మ్యాన్‌హోల్స్ ఉన్నాయో కనీస అవగాహన కల్గి ఉండాలని, మ్యాన్ హెూల్స్ ను గుర్తించి క్లీనింగ్ చేయాలని, వర్షాకాలం అప్రమత్తత కాలంలో అధికారులకు సెలవు మంజూరు కుదరని ఈ సందర్భంగా కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రవీందర్, ఇన్చార్జ్ అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈ లు ప్రవీణ్ చంద్ర, కృష్ణ రావు,సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజీస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం,డిప్యూటీ కమిషనర్ జోనా, ఎంహెచ్ ఓ.జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం : ఎస్ఐ రమేష్ నాయక్

నవతెలంగాణ-దేవరుప్పుల



మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేసేందుకు యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎం.రమేష్ నాయక్ అన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా సోమవారం ఎస్సై ఎం.రమేష్ నాయక్ ఆధ్వర్యంలో బాలయేసు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులచే మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత, విద్యార్థులలో అధికంగా ఉందని,వీటి నిరోధానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చేందుకు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించాలని,మారకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరమని వాటి జోలికి పోవద్దని,మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు, విద్యార్థులు మాదకద్రవ్యాలు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ మసూద్, బాలయేసు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దళిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



పడమట కేశ్వాపూర్(జయాల) గ్రామ దళిత సామాజిక వర్గ కుటుంబానికి 10,000 రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయంచేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బచ్చన్నపేట మండలం పడమట కేశ్వాపూర్ (జయాల) గ్రామానికి చెందిన నిరుపేద దళిత సామాజిక వర్గమైన గిద్యాల బాలనర్సు ప్రమాదవశాత్తు సెంట్రింగ్ పనిలో భాగంగా బిల్డింగ్ పైనుండి పడి మరణించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బాధిత గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాజపేట గోపాల్,నిమ్మ రాజిరెడ్డి మాజీ ఎంపిటిసి జంగిటి ప్రభాకర్, తాడెం నరేందర్, బండారి ఆంజనేయులు, తరిగొప్పుల నరసింహులు, జిల్లా రమేష్, వేములహరీష్, సుండు శివకుమార్, గిద్యాల ప్రశాంత్, కొత్తపల్లి మహేష్, సుధాకర్, రాజేష్ గిద్యాల రాజు, గిద్యాల భాస్కర్, తీగుళ్ల రాజేష్, వేముల మహదేవ్, సురేష్,గణేష్,కుమార్, మహేష్,చింతల వేణు, గుండె రాజు, ఉదయ్ కుమార్, గుండె అజయ్, బాబు పాల్గొన్నారు.

పరమేశ్వరగోశాల ఆధ్వర్యంలో లేగ దూడలు పంపిణీ

నవతెలంగాణ-దేవరుప్పుల



పరమేశ్వర గోశాల ఆధ్వర్యంలో సోమవారం పది మంది రైతులకు లేగ దూడలను రాష్ట్ర గోశాల ఫెడరేషన్ గౌరవాధ్యక్షుడు మహేష్ అగర్వాల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పార్టీ నుంచి కనీసం ఐదు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను గోరక్షకులకు కేటాయించాలని, గవర్నర్ కోట నుండి గోరక్షకులకు ఎమ్మెల్సీలుగా నియమించాలన్నారు. రాష్ట్రంలో పశువులకు పశుగ్రసం,నీటి కొరత తీవ్రంగా ఉన్నందున గోశాల ఉచితంగా పశుగ్రాసం నీరు అందించుటకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదే విధంగా కార్యక్రమంను ఉద్దేశించి ఆఫీస్ సూపరింటెంట్ దుర్గం రోజా మాట్లాడుతూ బక్రీదు పండగ సందర్భంగా పశు సంపదను అక్రమంగా కబేళ్లకు తరలించి పశు సంపదను అంతమొందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, గ్రామ సర్పంచ్ కానీ గ్రామ ప్రజాప్రతినిధులు స్థానిక రైతులు ఎవరైనా పశువులను కబేలాలకు తరలించినట్లు గోశాల ఫెడరేషన్‌కు తెలియజేసినట్లయితే వారిపైచట్టరీత్యా చర్య లు తీసుకోబడతాయని తెలిపారు. తరలిస్తున్నటువంటి సమాచారం తెలియజే సిన గ్రామస్థులైన ఎవరికైనా సరే తగిన ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుంది అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోశాల ప్రతినిధులు బుక్య లక్కు,లకావత్ అశోక్ గ్రామ సర్పంచ్ గుగులోతు కోక్యనాయక్, వార్డు సభ్యులు బిక్కు పాల్గొన్నారు.

ప్రయాణికుడికి, ఆర్టీసీ సంస్థకు వారధి విలేజ్ బస్ ఆఫీసర్

నవతెలంగాణ-దేవరుప్పుల



రాష్ట్రంలోని ప్రతి గడపకు తెలంగాణ ఆర్టీసీ కార్యక్రమాలను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో విలేజ్ బస్ ఆఫీసర్ అనే వినూత్న కార్యక్రమానికి ఆర్టీసీ సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ శ్రీకారం చుట్టారు.అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు మరిన్ని సేవలు అందించడానికి అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని జనగామ డిపో మేనేజర్ వి.జోష్న ఆదేశాల మేరకు సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలో విలేజ్ బస్ ఆఫీసర్లు బానోతు రవి దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల ఇన్చార్జ్, బాషిపాక బాబురావు దేవరుప్పుల, కామారెడ్డిగూడెం, కడవెండి, సీతారాంపురం గ్రామాల ఇంచార్జ్ లు ప్రయాణికుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు సౌకర్యం ఉన్న గ్రామాల్లో రద్దీ ఎక్కువగా ఉంటే అదనంగా బస్సులు నడిపించేలా ఆర్టీసీ చర్యలు చేపడుతుందని, ఆర్టీసీలో ప్రయాణించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ప్రతీ గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీస్ బోర్డుపై ఆర్టీసీ బస్ ఆఫీసర్ పేరు, ఫోన్ నంబర్, వివరాలు పొందుపరచారని, జనగామ సూర్యాపేట రూట్‌లలో ఏయే సమయాలలో ఆర్డినరీ ఎక్స్‌ప్రెస్ బస్సులు నడిపితే మీకు సౌకర్యవంతంగా ఉంటుందో అనే అభిప్రాయాలు సేకరించడం జరిగిందని తెలిపారు. ప్రజలను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చేలా కృషి చేస్తున్న ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని, సంస్థ అందజేస్తున్న రాయితీలు, టీ-9 టికెట్, ప్రయోజనాల గూర్చి ప్రజలకు వివరించారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా యావత్ ముదిరాజులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ముదిరాజుల మనోభావాలకు భంగం కలిగించిన కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని కోరుతూ సోమవారం మండలంలోని అయోధ్య గ్రామంలో ప్రదర్శన నిర్వహించి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పెద్దమ్మ తల్లి గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెపా సమావేశంలో కోలా గంగరాజు మాట్లాడారు. ప్రజాప్రతినిధిని అని మరిచిపోయి కండ్ల కావరంతో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ ముదిరాజుల కులానికి చెందిన ఓ చానల్ రిపోర్టర్ ను కిడ్నాప్ చేసి గదిలో బంధించి చిత్రహింసలు పెట్టి కొట్టడం కాకుండా నోటికొచ్చిన విధంగా అసభ్య పదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో అయోధ్య సర్పంచ కోలా సత్యం, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులుగుజ్జు ఉప్పలయ్య, కోలా వీరన్న, బీసు రవి, గుడిసె రాజశేఖర్, గుడిసె పెద్ద వెంకన్న, చిన్న వెంకన్న, దుండి వెంకటేష్, కోలా మల్లేష్, దుండి రాము, కొండ యాకయ్య, బోసు అశోక్ పాల్గొన్నారు.

మూడెకరాల భూమి పంపిణీ చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎస్సీ, ఎస్టీలకు మూడెకరాల భూమి పంపిణీ చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న కుల వక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్ మండలంలోని బలరాంతండా అమనగల్ సోమ్లా తండా సాధు తండా మల్యాల గ్రామపంచాయతీలలో ఎస్సీ ఎస్టీలు బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించి అనేక అంశాలు ప్రజాసంఘాల నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ఎస్సీ ఎస్టీల కొరకు ప్రభుత్వం ఇస్తానని చెప్పినటువంటి వాగ్దానం మండలంలో అమలు కావట్లేదని వారన్నారు. ఉపాధి హామీ పనుల్లో పనులు చేసినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్నా కూలీలకు డబ్బులు అందడం లేదని ప్రజలు చెప్పారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి బిల్లు రాక అధికారుల దృష్టికి అనేకసార్లు ప్రజలు తీసుకెళ్లిన పరిష్కారం కావట్లేదని సర్వే బృందానికి చెప్పారు. 57 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారు అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దళిత బంధు పథకాన్ని బీసీలకు ప్రకటించిన బీసీ బంధును దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు. సంక్షేమ పథకాలు అందించి ప్రభుత్వం తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ జోగియా నాయక్ ధర్మారపు సుధాకర్ సుగుణమ్మ. వెంకటలక్ష్మి తొట్ల సాలమ్మ నరేష్ రాములు బుచ్చమ్మ మంగ్యా సత్తి భూక్యచంద్రు తదితరులు పాల్గొన్నారు

రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించాలి

సిపిఐ డిమాండ్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సివిల్ సప్లై కార్పొరేషన్ గోదాం ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం సరఫరా చేసే సరుకులపై దారిద్రరేఖకు దిగువనున్న పేద ప్రజలు ఆధార పడి బతుకుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అధిక ధరలను అదుపు చేస్తామని ఇచ్చిన హామీని విస్మరించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలు నిత్యం ఉపయోగించే సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో సామాన్య ప్రజలు కొట్టుమిట్టాలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం కనీసం తొమ్మిది రకాల నిత్యవసర సరుకులను సరఫరా చేసేదని కానీ ఇప్పుడు కేవలం బియ్యం మాత్రమే ఇస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని అన్నారు. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా రేషన్ షాపుల ద్వారా ఒక్కొక్కరికి 10 కేజీలు చొప్పున సన్న బియ్యం అందించాలన్నారు. ప్రజల నెత్తిన భారం తగ్గించేందుకు కేరళ ప్రభుత్వం తరహాలో 21రకాల నిత్యవసర సరుకులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసి పేద ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం గోదాం ఇన్చార్జికి మెమోరాండం ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వడ్డెబోయిన లక్ష్మీనరసయ్య ,బైరిశెట్టి భాస్కర్ ,జూకంటి రవి, గాజులు ఉపేందర్, శ్రీను, వెంకన్న, రవి, సంపత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొండంత ఆశతో బారులు తీరిన బాధితులు

క్యూ లైన్‌లో ఉన్న బాధితుల వద్దకే వెళ్లి వినతి పత్రాలు పరిశీలిస్తున్న కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎన్నికల సందడి ప్రారంభమైంది. సంక్షేమ పథకాల ప్రవాహం మొదలైంది. ఇంకేముంది ప్రజల్లో ఆశలు చిగురించాయి. నేతలను నమ్ముకుంటే లాభం లేదు అనుకున్నారు. ఎంత కష్టమైనా కలెక్టర్‌ను కలవాలనుకున్నారు. తమ బతుక్కో దారి చూపుతాడని ఆశతో కలెక్టరేట్కు బార్లు కట్టారు. వినతి పత్రాలు పట్టుకొని కలెక్టర్ ఆఫీస్‌కుకే అష్ట కష్టాలు పడి వచ్చేసారు. నూతన కలెక్టరేట్ ప్రారంభించిన నాటి నుంచి కనివిని ఎరుగని రీతిలో సోమవారం అధిక సంఖ్యలో బాధితులు బారులు తీరారు. తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు చెప్పుకోవాలని ఎంతో ఆశతో వచ్చేశారు. అదనపు కలెక్టర్ డేవిడ్ ఈవీఎం గోదాం పరిశీలనకు వెళ్లగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ రాకపోవడంతో జిల్లా కలెక్టర్ శశాంక్ ఒక్కడే బాధితుల వినతి పత్రాలు స్వీకరించారు.ఉదయం 10 గంటలకే కలెక్టరేట్‌కు వచ్చేసిన బాధితులు గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండవలసిన పరిస్థితి నెలకొంది. కనివిని ఎరుగని రీతిలో దివ్యాంగులు అందులో వృద్ధులు ఒంటరి మహిళలు రైతులు దళిత గిరిజనులు భారీ సంఖ్యలో క్యూ కట్టారు. ఈనెల 30న జిల్లాకు కేటీఆర్ వస్తున్నాడని ప్రభుత్వ యంత్రాంగం వివిధ కార్యక్రమాలలో నిమగ్నమైంది. ఆరోజు జిల్లాలో వివిధ సంక్షేమ పథకాలు ప్రారంభిస్తారని తెలియడంతో అందులో ఒక్క పథకమైన తమకు దక్కక పోతుందా అనే ఆశతో బాధితులు భారీ సంఖ్యలో విచ్చేశారు. ప్రధానంగా పోడు పట్టాల కోసం ఇంటి స్థలాలు ఇప్పించాలని దళితబంధు, వృద్ధాప్య, వితంతు, వికలాంగ,పింఛన్ల కోసం భూ సమస్యలు పరిష్కరించాలని ధరణి సమస్యల నుంచి తమను కాపాడాలని, పాసుబుక్కులు ఇప్పించాలని భూమి ఆక్రమించాడని, బీసీ రుణాలు డబుల్ బెడ్ రూమ్ గృహాలు ఇప్పించాలని, గృహలక్ష్మీ పథకంలో తమ పేరు చేర్చాలని కొంతమంది నిరుద్యోగులు ఉపాధి కల్పించాలని సదరన్ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని ఇలా వివిధ సమస్యలతో ప్రజలు బారులు తీరారు.మధ్యాహ్నం మూడు అయినా, బాధితులు ఇంకా ఉండడంతో కలెక్టర్ స్వయంగా బాధితుల క్యూ లైన్ వద్దకు వెళ్లి పరిశీలించారు. అప్పటికప్పుడు అదనపు కలెక్టర్ డేవిడ్ కూడా కలెక్టరేట్ కొచ్చి బాధితుల వినతి పత్రాలు స్వీకరించారు. వివిధ మండలాలు గ్రామాల నుంచి తరలి వచ్చిన బాధితులు, వృద్ధులు, వికలాంగులు, మహిళలు, గంటలు తరబడి క్యూలైన్‌లో వేచి ఉండలేక నానా అవస్థలు పడ్డారు. సోమవారం 148 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు.అంతేగాక వినతి పత్రాలురాసేవారి కోసం రాయించుకోవడం కోసం తెల్ల కాగితాలు పెన్నుల కోసంజిరాక్స్‌ల కోసం బాధితులు ఉరుకులు పరుగులు పెట్టారు.

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు సబ్సిడీపై రైతన్ననికి అందించాలని కల్తీ విత్తనాలను ఎరువులను అరికట్టాలని అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతాంగానికి ఇచ్చిన రుణాలను మొత్తంగా మాకు చేయాలని కొత్త రుణాలు ఇవ్వాలని జిల్లాలో పోడుభూములు సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇచ్చి రైతుబంధు. భీమా పథకాన్ని వర్తింపజేయాలని కోరుతూ సోమవారం అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.అనంతరం ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు యాస వెంకట్ నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు లు ప్రసంగిస్తూ ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది రైతులకు అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగుమందులు ప్రభుత్వం అందుబాటులో ఉంచి సరపర చేయవలసి ఉండగా నేటికీ వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యమూలంగా గిడ్డంగిలో గాని పిఎసిఎస్‌లో గాని విత్తనాలు ఎరువులు పురుగుమందులు ఈనాటికీ లేకపోవడం విచారకరమని వారు ఆందోళన వ్యక్తం చేశారు.అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతులు ప్రైవేటు వ్యాపారులు విపరీతమైన ధరలతో కొనుగోలు చేస్తూ కల్తీవి కావడంతో మొలకెత్తడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన రైతులకు ఇచ్చిన రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఈనాటి వరకు కూడా అమలు చేయకపోవడం దురదృష్టకరమని వారన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం పాత రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చే విధంగా తక్షణం చర్యలు చేపట్టాలని అలాగే పోడు సాగు చేస్తున్న సాగుదారులందరికీ పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాక జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని. బయ్యారం పెద్ద చెరువులోకి సీతారామ ప్రాజెక్టు నీటిని అనుసందనం చేయాలని అలాగే పంట కాలువలను శాశ్వత మరమ్మతులు చేపట్టాలని బి.ఎస్ గుప్తా తులారం ప్రాజెక్టు అసంపూర్తిగా నిలిచిన పంట కాలువలను శాశ్వత మరమ్మతులు వెంటనే చేపట్టాలని, గంగారం పాకాల, గూడూరు ఏజెన్సీ మండలాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించే విధంగా సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చాలని గార్ల మండలం రాంపురం వద్ద పాకాల ఏటి బ్రిడ్జి లోతట్టుగా ఉండటం వలన బ్రిడ్జి దాటుతూ అనేక మంది ప్రాణాలను కోల్పోతున్నారని కావున చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టాలని వారు ప్రభుత్వ ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ గారికి సమర్పించడం జరిగింది ఈ సమస్యలు పరిష్కారం కానీ ఎడల రైతాంగ ఉద్యమాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి ఆలకుంట సాయిలు, సహాయ కార్యదర్శి ఎస్కే బాబు జిల్లా నాయకులు టి.సమ్మన్న, ఎం.వీరభద్రం, జె. బిక్షపతి, శ్రీను, మానియా కృష్ణ యాకన్న, సురేష్, జ్యోతి, సునిత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజలనుండి స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ప్రజల నుండి గ్రీవెన్స్ లో దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కె.శశాంక స్వీకరించారు. ఈ సందర్భంగా గార్ల మండలం బాలాజీ తండా గ్రామ పంచాయతీకి చెందిన సిద్ధ బోయిన రాంబయమ్మ తనకు శేరిపురం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 335 లో నాలుగెకరాల 13 గుంటల భూమి 1980 సంవత్సరం నుండి తమ స్వాధీనంలో ఖాస్తు లో ఉన్నామని గిరిజనులకు తెలంగాణ ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన లిస్టులో తన ఒక్కరికే పాస్బుక్ రాలేదని తన పేరు లిస్టులో లేదని విచారించి తనకు పట్టా పాస్ బుక్ ఇప్పించగలరని దరఖాస్తు చేసుకున్నారు. తొర్రూరు పట్టణానికి చెందిన కుందూరు వెంకట్ రామ్ రెడ్డి తను మొదకాలు బాధపడుతున్నానని,రెండు కళ్ళు సరిగా కనపడటం లేదని దివ్యాంగుల పెన్షన్ కు సంబంధించిన అన్ని అర్హతలు సర్టిఫికెట్లు ప్రభుత్వం ద్వారా ఉన్నవని పింఛన్ ఇప్పించి ఆర్థికంగా ఆదుకోగలరని కోరారు. మహబూబాబాద్ మండలం ఈదుల పూసపల్లి గ్రామానికి చెందిన ఎస్కే సవేరా తను డిగ్రీ పూర్తి చేసి ఏ.ఎన్.ఎం ట్రైనింగ్ అర్హత కలిగి ఉన్నానని తను రోజువారి కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నానని తనకు నలుగురు పిల్లలు ఉన్నారని ఆర్థికంగా కుటుంబపోషణ ఇబ్బందిగా ఉందని ఉపాధి ఇప్పించి ఆదుకోవాలని దరఖాస్తు చేసుకున్నారు.కేసముద్రం మండలం మహమూద్ పట్నం గ్రామానికి చెందిన అన్నారపు యాదగిరి గత కొన్ని సంవత్సరాల క్రితం అనివార్య కారణాల వలన వేరే గ్రామానికి వలస వెళ్లినామని కానీ నారాయణపురం గ్రామంలో సర్వేనెంబర్ 150లో తమ కుటుంబ సభ్యులకు 31ఎకరాల భూమి ఉందని తమ భూమిని ఇతర రైతులు ఆక్రమించుకున్నారని తమ భూమిని సర్వేయర్ ద్వారా సర్వే చేయించి రిపోర్టును ఇవ్వగలరని కోరారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వచ్చిన (148) దరఖాస్తులను సత్వర పరిష్కారానికై అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో డిఆర్డిఓ సన్యాసయ్య, జెడ్పిసిఓ రమాదేవి, డిడబ్ల్యూఓ వరలక్ష్మి, వివిధ శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లాంచనంగా పఠనోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆదేశాలను సారంగా సోమవారం పఠనోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు విజయరాజు మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ వరకు పఠనోత్సవ కార్యక్రమాన్ని ఉద్యమంగా నిర్వహించనున్నామని తెలిపారు. లక్ష్యాలు నెరవేర్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సతీష్, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, రేణుకాదేవి, కొలిపాక శ్రీనివాస్, రఘుపతి పుష్పలీల, సోనీ, సతీష్ కుమార్ లు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠన సామర్థ్యాన్ని పెంపొందించాలి

మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము

నవతెలంగాణ-నెల్లికుదురు

విద్యార్థుల్లో ప్రాథమిక స్థాయి నుండే పఠన సామర్థ్యాన్ని పెంపొందించాలని మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము అన్నారు. విద్యార్థుల్లో పఠన సామర్థ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రీకారం చుట్టిన పఠనోత్సవ కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో తెలుగు ఇంగ్లీష్ హిందీ మాధ్యమాలలో పాటలను చదివించారు.ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులందరూ ధారళంగా పఠనం చేయడం రాయడం వంటి వాటిల్లో మంచి ప్రావీణ్యుడిగా తయారు చేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం వెంకట్రాజయ్య, ఉపాధ్యాయులు నరేందర్, సిఆర్‌పిలు బయలు కవిత, జంపాల కవిత, ఐఈఆర్‌పి ప్రవీణ్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ప్రభుత్వమే పెట్టాలి

నవతెలంగాణ-జనగాం

గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జనగాం జిల్లా కమీటి ఆధ్వర్యంలో ఈరోజున జనగామ జిల్లా కేంద్రంలోని కురుమ సంఘం కమీటి హాల్లో అధ్యక్షులు మోటే దేవేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జీగారి యాదగిరి, గుండా వెంకటయ్య, జిల్లా కమీటి సభ్యులు బుమాండ్ల సమారస్వామి, మాయ రాములు కర్రే కృష్ణ, మరాఠి జంపన్న పాల్గొన్నారు.

పఠనా శక్తిని పెంపొందించుకోవాలి - ఆర్డిఓ రమేష్

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు చదవడానికి ఒక అలవాటుగా చేసుకుని పఠనా శక్తిని పెంపొందించుకోవాలని ఆర్డిఓ రమేష్ అన్నారు. సోమవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ శైలజ అధ్యక్షతన జరిగిన పఠనోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదవడానికి ఒక అలవాటుగా చేసుకోవడానికి రామాయణం, మహాభారతం, భాగవతం, వంటి ఆధ్యాత్మిక పుస్తకాలు, బైబిల్, ఖురాన్ వంటి పుస్తకాలు చదివి మంచి చెడులను అవగాహన చేసుకోవాలని తెలిపారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ శైలజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికీ చదవడం వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి పాఠశాలలో విద్యార్థులకు 100 శాతం చదవడం నేర్పడం కోసం ప్రభుత్వం పఠనోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఉపాధ్యాయులందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాధవి, మంజుల, విజయ, సబిత, నీలమ్మ, రజిత పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలను సారంగా పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా ఆకేరు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ని పట్టుకోని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ట్రాక్టర్ ఓనర్ కుసుమ ప్రవీణ్, దేవనబాయిన హరీష్, డ్రైవర్ మాలోత్ నవీనుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణ మాఫీ

నవతెలంగాణ-గార్ల

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు, 500 రుపాయాలకే గ్యాస్ సిలెండర్ ను అందజేస్తామని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ముల్కనూరు పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ నాయకత్వంలో సోమవారం హథ్ సే హథ్ జోడో యాత్రలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్,యూత్ డిక్లరేషన్ కరపత్రాలతో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సెంట్ మెంట్‌ను అడ్డం పెట్టుకొనిఅధికారంలోకి వచ్చిన సియం కేసీఆర్ పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హమిలను విస్మరించాడని మండిపడ్డారు. దళితులకు మూడు ఎకరాల భూమి,దళిత బంధు, పోడు సాగుదారులకు హక్కు పట్టాలు, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, పంటల రుణాలు హమి లు అమలు చేయకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వధా చేస్తున్నారని మండిపడ్డారు.రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇంటి నిర్మాణానికి 5.50 లక్షల రూపాయలు, ఉద్యోగాల భర్తీ, రైతు ల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.గుంపెళ్ళగూడెం గ్రామంలో హథ్ సే హథ్ జోడో యాత్రలో ప్రచారం నిర్వహిస్తుండగా పట్టాలతో కట్టుకున్న పాకలో నెల రోజుల చంటి పాపతో జీవనం సాగిస్తున్న కుటుంబాన్ని చూసి చలించిపోయారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎ బ్లాక్ అధ్యక్షులు ఎంప జలీల్, మండల నాయకులు టి. క్రిష్ణ గౌడ్, శంషాద్ బేగం, ఎద్దు రవి,కె. రాము,బయ్యారం మండల పార్టీ యూత్ అధ్యక్షులు చాట్ల సంపత్, నాగేశ్వరావు,మధార్,రవి నాయక్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు పఠన నైపుణ్యం మరింత పట్ల శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-గార్ల

విద్యార్థులు ఉన్నతశిఖరాలను అధిరోహించాలంటే పఠననైపుణ్యాన్ని మరింతగా మెరుగు పరుచుకోవాలని మండల విద్యశాఖ అధికారి బి.పూల్ చంద్ అన్నారు. మండలంలోని గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పఠనోత్సవం కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూల్ చంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో గుణాత్మక విద్యను అందించడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయూటకు పఠనోత్సవ కార్యక్రమాన్ని జూలై 31 వరకు కొన సాగించాలని ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ధారాళంగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్ త్రిభాషలలో చదివేటట్లుగా ప్రతిరోజు ఒక పీరియడ్‌ను విధిగా కేటాయించి లైబ్రరీలో ఉన్నటువంటి కథల పుస్తకాలను విద్యార్థులకు అందించి చదివించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యం.రామచంద్రు,పూల్ సింగ్, శివ,భాస్కర్, వీరభద్రం,వీరస్వామి, రాజేశ్వరి, బుచ్చా, స్వర్ణలత, వీరన్న, రాము, సిఆర్‌పిలు తదితరులు ఉన్నారు.

పశుమిత్రలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్రములో గత ఎనిమిది సంవత్సరాలుగా పశుమిత్ర వర్కర్స్ ప్రభుత్వానికి రైతులకు మధ్య అనిసంధాన కర్తలుగా పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూగజీవాలకు సోకే వ్యాధులకు వైద్యం చేస్తున్న పశుమిత్రలను ప్రభుత్వం వెంటనే కార్మికులుగా గుర్తంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, యూనిఫాం ఇవ్వాలని, మెడికల్ కిట్ ఇవ్వాలని, పశుమిత్రలందరికీ ఏఐ ట్రైనింగ్ ఇవ్వాలని, పశుమిత్రలందరికీ వారి గ్రామ పశుసంపదకు సరిపడా వ్యాక్సిన్ ఇవ్వాలని, పశుమిత్రలకు వేతనం నిర్ణయించి ఇవ్వాలని అప్పటి వరకు పారితోషికం చెల్లించాలని లితెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ (సిఐటియు)లి లిప్రధాన కార్యదర్శి కాసు మాధవిలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జనగాం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కలెక్టరు గారికి మరియు పశుసంవర్ధక శాఖ %జీణ% గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిలి. ఈ సందర్భంగా కాసు మాధవి మాట్లాడుతూ పశుమిత్రల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జనగాం సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో రైతులకు పశుమిత్రలు అందుబాటులో ఉంటూ పశువులకు సోకే సుమారు పన్నెండు రకాల పశువ్యాధులు, వైరస్‌లకు గాయాలకు ప్రథమ చికిత్స చేస్తూ రైతుల తలలో నాలుకాల ఉంటు ప్రభుత్వానికి సేవ చేస్తున్నారని, వీరి న్యాయమైన కోర్కెలను పరిష్కరించకపోవడం సరైంది కాదని, వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పశుమిత్రల జిల్లా అధ్యక్షురాలు నాజియా, కార్యదర్శి కొంగరి మంగ, శ్రావణి, సంధ్య, స్వప్న, అనిత, సంధ్యారాణి, రాజేశ్వరి, రాణి, స్వప్న, శ్యామల, కోమల, స్రవంతి, పద్మ, సరళ, మనీల తదితరులు పాల్గొన్నారు.

మండల అధికార ప్రతినిధి రాజుకు పితృయోగం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చెందినబిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి బోయిని రాజు తండ్రి రాములు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు.వారి పార్థివ దేహానికి పూలమాలవేసి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం వర్క్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ నివాళులర్పించారు. వారితో మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, కోదండ రామస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ తీగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూర్ మండల కేంద్రానికి చెందిన మా చర్ల యాదగిరి ఇటీవల మరణించగా, సోమవారం టిపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక ఇంచార్జీ సింగపురం ఇందిర కుమారుడు రాజు ఇమ్మన్యూల్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు యాదవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, దుర్గ ప్రసాద్, మండల అధికార ప్రతినిధి సునీల్, మహిళా అధ్య క్షురాలు శోభ, శ్రీనివాస్, మహేందర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన

స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపి దురిశెట్టి రఘుచందర్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల దుష్ప్రభావాల గురించి వివరించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువత, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏసీపి దురిశెట్టి రఘుచందర్ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో మెగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఐ రాఘవేందర్ అధ్యక్షతన మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు, మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టడం,చట్టపరమైన చర్యలు, శిక్షలు తదిర అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత మాదకద్రవ్యాలు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఉన్నత శ్రేణి ఆసుపత్రి నుంచి జెడ్పీ పాఠశాల వరకు ఈ ర్యాలీ సాగింది. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. ఎం. జనార్ధన్, డా. సంధ్య,డా. కావ్య సీహెచ్ఓలు సాంబయ్య, వెంకట స్వామి, డీపీఎంఓ శేషయ్య , ఏఎన్ఎం, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-బయ్యారం

రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్.వి ప్రసాద్ రావు మాట్లాడుతూ పెన్షనర్లు వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో లక్షల రూపాయల బిల్లులు చెల్లించవలసి వస్తున్నందున ఒకటవ పిఆర్సి సిఫారసుకు అనుగుణంగా పెన్షనర్ల మూల వేతనం నుండి ఒక పర్సెంట్ మినహాయించి పూర్తిస్థాయిలో ఈహెచ్ఎస్ అమలు చేయాలని, పెన్షనర్ల నుండి కమ్యూటేషన్ ద్వారా పొందిన మొత్తమును 15 సంవత్సరాల వాయిదాలలో వరకు మినహాయించబడుచున్నదని, జీవన వ్యయము తదితర అంశాలను పరిగణలోనికి తీసుకొని అట్టి రికవరీ కాలాన్ని 12 సంవత్సరాలకు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ రెండు డిఆర్‌లు చెల్లించుట, నెలల తరబడి ఈకుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ఇతర సమస్యలపై పెన్షనర్ల సంఘంతో ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్చలు జరిపి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ హనుమంత ప్రసాద్, వెంకట్ రెడ్డి, సత్తిరెడ్డి, లింగ య్య, శంషురలీ, రూప్లా, అంజమ్మ, సాంబశివరావు, సుబ్బారావు, కృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో కుటుంబాలకు ఆర్థిక పురోగతి

ఎంపీపీ అంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కుట్టు శిక్షణతో కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. మండలంలోని అమ్మపురం గ్రామ రైతు వేదికలో సెర్ప్, స్త్రీ నిధి సంస్థల ఆధ్వర్యంలో రెండో విడత ఉచిత కుట్టు శిక్షణను పూర్తి చేసుకున్న మహిళలకు సోమవారం కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.అమ్మాపురం, గుర్తూరు, సోమారం, జమస్తాన్ పురం, ఖానాపురం తదితర గ్రామపంచాయతీలకు చెందిన 50 మంది మహిళలకు ఎంపీపీ, జెడ్పీటీసీలు కుట్టుమిషన్లను అందజేశారు .గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధి సహకారంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రయోగాత్మ కంగా పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రూ.5.10 కోట్లతో ప్రారంభించారని తెలిపారు. ప్రతి విడతలో 18-35 ఏళ్ల వయసున్న 3 వేల మందిని ఎంపిక చేసి శిక్షణ అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క మహిళా కుట్టు మిషన్ శిక్షణను పూర్తి స్థాయిలో నేర్చుకొని స్వంతంగా ఉపాధి పొందుతూ కుటుంబంలో,సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. శిక్షణ పొందిన మహిళలకు సంఘంలోని టెక్స్ టైల్ పార్కులో ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని స్పష్టం చేశారు.అనంతరం శిక్షణ నిపుణుల తో, మహిళలతో మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ డాక్టర్ సట్ల వెంకట్, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యుడు ఎస్.కే అంకూస్, సర్పంచులు కడెం యాకయ్య,తమ్మడపల్లి సంపత్ కుమార్, చెట్టుపల్లి ఉమారాణి సోమయ్య, సోమారం ఎంపీటీసీ శోభ, రాయిశెట్టి వెంకన్న, ఏపీఎంసంగ ఉపేందర్, సీసీ ఉమారాణి, శిక్షకురాలు సరస్వతి, వీవోఏలు, బిఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని అనంతారం గ్రామానికి చెందిన చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్ చెల్లె నీల పద్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా సోమవారం వారు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్లు పట్టాపురం ఏకాంతం, రతన్ రావు, రైతుబంధు మండల కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, గోపనపల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ బెల్లం బాలరాజు, మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, అనంతరం సర్పంచ్ తౌటి దేవేందర్, అనంతరం బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రతన్ గ్రామస్తులు సంపత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

గుట్టల్లో గుర్తు తెలియని మృతదేహం



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ధర్మారం-కౌకొండ గ్రామాల మధ్యలో గలగుట్టలలో సోమవారం ఉదయం 8 గంటల సమయానికి డయల్ 100 కి సమాచారం రాగా పరకాల పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలానికి చేరుకున్న డీసీపీ కరుణాకర్, ఏసిపి శివరామయ్య, సిఐలు పుల్యాల కిషన్, శ్రీనివాసరావు, ఎస్సై లు శివకృష్ణ, ప్రశాంత్ బాబు, రాజేందర్ లు పరీక్షించగా అక్కడ ఒక గుర్తు తెలియని పింక్ కలర్ చీరలో 70 ఏళ్లలోపు ఆడమనిషి మృతదేహం ఉందని, గుర్తు తెలియని హంతకులు ఆమె తలపై బండరాయితోకొట్టి హత్య చేశారని తెలిపారు. సంఘటనా స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో వివరాలు సేకరిస్తున్నట్లు డీసీపీ కరుణాకర్ తెలిపారు. మహిళను గుర్తుపట్టినవారు 8712685224, 8712584599 సంప్రదించాలని తెలిపారు.

4వ డివిజన్‌లో ఇంటింటికి టీడీపీ ప్రచారం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 4వ డివిజన్ పరిధిలో రెడ్డి కాలనీ ప్రాంతంలో డివిజన్ అధ్యక్షులు గొల్లపల్లి ఈశ్వర చారి ఆధ్వర్యంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం జరిగింది. టీడీపీ హయంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు పంచుతూ గుర్తు చేస్తూ ఇంటింటికి తిరిగారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఇంఛారి ఎండీత. రహీమ్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోనే అన్నివర్గాల అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, బలహీన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా పురోగతి సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు బర్ల యాకూబ్, పార్లమెంట్ కార్యదర్శులు హరిదాస్యం సురేష్, మాడగాని మనోహర్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కొంగర ప్రభాకర్, డివిజన్ నాయకులు రవీందర్ గుప్తా, అనిశెట్టి సతీష్, కటకం కుమారస్వామి, శివరాత్రి వెంకటేశ్వర్లు, చీకటి రాజు, తోట రమేష్, కలిమి మధుయాదవ్, ఉమా దేవి, లక్ష్మి, లలిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో సర్పంచ్‌పై ఫిర్యాదు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ లో పనిచేసే మల్టీ పర్పస్ వర్కర్‌లు ఇస్లావత్ రవీందర్, మూడు రెడ్యామాలోతూ నీల స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రమేష్ పై సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణి లో ఫిర్యాదు చేసినట్లు వారు విలేకులకు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ లో విధులు నిర్వర్తించే మాకు గత ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని చెప్పారు.పంచాయతీ కార్యదర్శి 5 నెలల జీతాల యొక్క చెక్కులు కొట్టించి సంతకాల కోసం గ్రామ సర్పంచ్ రమేష్ వద్దకు పంపారు.కానీ గతనెల రోజుల నుండి చెక్కులు సర్పంచ్ వద్దనే వుంచుకుని సంతకాలు చేయకుండా తిప్పుతున్నాడు అని వారు తెలిపారు.మాకు జీతాలు లేక మా కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి నెలకొందని,మాకు ఎలాంటి ఆర్థిక స్థోమత లేదని జిల్లా కలెక్టర్ దృష్టి సారించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-ఐనవోలు

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం పరిధిలోని ఐనవోలు మండలంలోని వెంకటాపురం గ్రామంలో గుడ్డేటి ఎల్లమ్మ మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘన్ పూర్ ఇంచార్జీ సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మానుయేల్ రాజు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిరంజీవి, గ్రామ ఉపాధ్యక్షులు మేకరి రమేష్, గుడ్డేటి ఆమోజ్, వార్డ్ మెంబర్ నీలంరాజు, గ్రామశాఖ కార్యదర్శి కాత వీరస్వామి, గ్రామ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గుడ్డేటి ఐలయ్య, సీనియర్ నాయకులు బోయిని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శించిన డీసీసీబీ చైర్మన్ మార్నేని

మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో తనుగుండ్ల కస్నారెడ్డి మతిచెందగా వారి భౌతికయానికి పూలదండతో నివాళులర్పించిన ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, వారి వెంట గ్రామ సర్పంచ్ బాల్ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

ముదిరాజులకు కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-పరకాల

ఇటీవల ముదిరాజ్ కులం జర్నలిస్ట్ బండి అజయ్ ని కిడ్నాప్ చేసి చిత్రహింసలు పెట్టి దుర్భాషలాడిన హుజురాబాద్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ముదిరాజ్ సంఘం నాయకులు వీర్ల విజయ్ అన్నారు .సోమవారం పట్టణంలోని ముదిరాజ్ సంఘం భవనం ముందు ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దశరథం, సాంబయ్య,సర్వేశం,సమ్మయ్య,సురేష్, అజయ్, రాజు ,స్వామి, పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం వెంటనే అందించాలి



నవతెలంగాణ-సంగెం

పరకాల నియోజకవర్గం ప్రాంత ప్రజలకు పంట నష్టం పరిహారం వెంటనే అందివ్వాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందజేసిన పిసిసి సభ్యులు, పరకాల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి సోమవారం వరంగల్ కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందజేసి,వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం వెంటనే అందించాలని కోరారు.గత మార్చి నెలలో కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం గతంలో ఎంతో హడవిడి చేసి గంటలో వస్తాయి ఇప్పుడు వస్తాయి అప్పుడు వస్తాయి అని ప్రభుత్వం కాలయాపన చేస్తుంది, ఇన్ని రోజులు కాలం గడుపుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవ్వడంతో రైతులకు కనీసం పెట్టుబడిగా నైనా ఉపయోగపడుతుంది అని రైతులకు ఆశ ఉండేది.కానీ ఇప్పటికి 4నెలలు కాలం గడుస్తున్నా ఇంత వరకు నష్ట పరిహారం ఇవ్వడం లేదు ఈ వారం లోపు రైతులందరికి నష్టపరిహారం ఇవ్వనియెడల కాంగ్రెస్ పార్టీ పక్షాన పలు విధాల, ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది, కావున త్వరగా రైతులకు నష్ట పరిహారం ఇప్పించి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో గీసుగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, శాయంపేట ఎంపీటీసీ కాగిత బిక్షపతి,కొమ్మల ఎంపిటిసి మణి గోపాల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారపు స్వామి,గీసుగొండ గ్రామ ఎంపీటీసీ దౌడు భరత్, కో-ఆప్షన్ రహీం జిల్లా ఎస్సి సెల్ వైస్ చైర్మన్ దుపాకి సంతోష్ కుమార్, జిల్లా నాయకులు సాయిలు ప్రభాకర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు వజ్ర రాజు చవాలనాయక్, ఎలుకుర్తి ప్రధాన కార్యదర్శి గరంపెల్లి రమేశ్, సుమన్, పాష, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం పాట

నవతెలంగాణ-పరకాల

ఎక్సైజ్ పరకాల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన 9 ద్విచక్ర వాహనాలను నేడు వేలంపాట వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ జగన్నాథరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ డిప్యూటీ ఎక్సైజ్ శాఖ వరంగల్ రూరల్ అధికారి లక్ష్మణ్ నాయక్ ఆదేశానుసారం 9 ద్విచక్ర వాహనాలను ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు అదేవిధంగా ఈ వేలం పాటలో పాల్గొనే వారు 50% అప్సెట్ ధరలో డీడీ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 65వ డివిజన్ పరిధి దేవన్నపేటలో వర్ధన్నపేట నియోజక వర్గ ఇంఛార్జి నమిన్డ శ్రీనివాస్ అధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని పార్టీ గెలుపు కోసం కషి చేయాలన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలను ప్రతి ఒక్కరికీ తెలియ చేయాలని, ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు డాక్టర్ పెరుమండ్ల రామకష్ణ, నియోజక వర్గ ఎస్సీ సెల్ చైర్మన్ నందిపాక భాస్కర్. జిల్లా కమిటీ సభ్యులు పోలేపల్లి రవి, వస్కుల చిరంజీవి. మండల అధ్యక్షుడు పోరేటి మహేందర్ రెడ్డి, 65వ డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, డివిజన్ ఎస్సీ సెల్ అద్యక్షుడు పోలేపాక అశోక్, ఉపాధ్యక్షుడు పుట్ట కష్ణ స్వామి, సెక్రటరీ చుంచు సత్యం, క్యాషియర్ చుంచు సత్యం, డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ సందెల రాజు, దేవన్నపేట గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షడు శ్రీపతి మల్లేశం, ఉపాధ్యక్షుడు చుంచు సరేష్, సెక్రటరీ సందేల మోహన్, క్యాషియర్ సూరం బుచ్చిరెడ్డి, బీసీ సెల్ అద్యక్షుడు శ్రీపతి చేరాలు, ఎస్సీ సెల్ అద్యక్షుడు నందిపాక కుమార్, యూత్ అద్యక్షుడు చుంచు పూర్ణచందర్, బిక్షపతి కష్ణ, నాగరాజు, సత్యం, సురేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్లతో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కుమ్మక్కు

క్వింటాల్‌కు 10 కిలోల కోతపై ఆగ్రహం నిర్వాహకులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-శాయంపేట

ఆరుగాలం శ్రమించి అప్పులు తెచ్చి పంట సాగుచేయగా వచ్చిన ధాన్యాన్ని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో విక్రయించగా మూడు కిలోల తూకం ఎక్కువ వేసినా రైతులు ఒప్పుకోవడంతో, మరల రైస్‌మిల్లర్లు బస్తాకు రెండుకిలోలు కోత విధిస్తున్నారని నిర్వాహకులు తెలపడంతో రైతులు ఆగ్రహించారు. 50 మంది రైతులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధిత రైతుల కథనం ప్రకారం శాయంపేట గ్రామానికి చెందిన రైతులు వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించగా, స్థానిక ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ కందకట్ల రవి డ్వాక్రా మహిళలకు కొనుగోలు కేంద్రం నిర్వహణ బాధ్యత అప్పజెప్పాలని కోరడంతో చివరికి అంబేద్కర్ గ్రామైక్య సంఘానికి నిర్వాహణ బాధ్యత అప్పగించారు. కేంద్రం నిర్వాహకులు వరి ధాన్యం గన్ని సంచితో కలిపి బస్తాకు 41.600 కిలోలు తూకం వేయాల్సి ఉండగా 43 కిలోల తూకం వేయించారు. తూ కం వేసిన ధాన్యాన్ని లారీలలో రైస్ మిల్లులకు ఎగుమతి చేసిన ట్రక్ షీట్‌లో మాత్రం రైతులకు జారీ చేయలేదు. సోమవారం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులకు ఫోన్ చేసి ట్యాబ్ లో ధాన్యం వివరాలు ఎంటర్ చేస్తున్నామని ఈరోజు చివరిరోజు అని, మీ సెల్లులకు ఓటిపి వస్తుందని, రైస్ మిల్లర్లు బస్తాకు రెండు కిలోల కోత విధిస్తున్నారని తెలపడంతో రైతులు నిర్ఘాంతపోయారు. తూకం వేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లుకు తరలించిన ట్రక్ షీట్ ఇవ్వకుండా, ప్రస్తుతం ట్రక్ సీట్లో రాసిన వివరాలను నిర్వాహకులు వైటనర్‌తో చేరిపివేసి మరలా రాస్తున్నారని మండిపడ్డారు. ధాన్యం దిగుమతిలో రైస్ మిల్లర్లు, నిర్వాహకులు కుమ్మక్కై ధాన్యంలో కోత విదిస్తూ రైతులను నిండాముంచుతున్నారని మండిపడ్డారు.

ఈ విషయాన్ని ఐకేపీ ఏపీఎం శ్రీధర్ రెడ్డి దష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇదే విషయమై సోమవారం 50 మంది రైతులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకొని కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు రైస్‌మిల్లర్లతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతులు గంగుల కష్ణారెడ్డి, దుంపల రవీందర్, రంగారెడ్డి, నీల రవీందర్, కోలా సత్యం, ఆనందం, ఉప్పు నరసయ్యతో పాటు 50 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాగా తూకం వేసిన ధాన్యంలో రైస్ మిల్లర్లు కోత విధిస్తున్నారని ఏపీఎం శ్రీధర్‌రెడ్డిని వివరణ కోరగా రైస్ మిల్లర్లు కోత విధించిన విషయం తనకు తెలియదని, పూర్తి సమాచారం కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నుండి సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళతాని ఏపీఎం తెలిపారు. ట్రక్‌షీట్లు కూడా రవాణా కాంట్రాక్టర్ ఆలస్యంగా నిర్వాహకులకు అందజేశాడని తెలిపారు.

నిరుపేద విద్యార్థులు గొప్పగా చదవాలి : అరూరి విశాల్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులు కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా గొప్పగా చదువుకొని ఉన్నతంగా రాణించాలని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వినర్ ఆరూరి విశాల్ అన్నారు. ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెంబర్తి ప్రాథమిక పాఠశాలవిద్యార్థులకు రూ.18వేల విలువ చేసే షూస్, బెల్ట్, టై మెటీరియల్‌కు చెక్కును ప్రధానోపాధ్యాయులు సదానందంకి అందజేశారు. ఈ సందర్భంగా అరూరి విశాల్ గారు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదని, ప్రతీ ఒక్కరూ నిబద్ధతతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ అనేక మంది విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచిందని, విద్యార్థులకు ప్రాథమిక అవసరాలైన షూస్, బెల్ట్, టై వంటి వాటిని విద్యార్థులకు అందించడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోసీఎంకేసీఆర్ విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పు తీసుకువచ్చారని అన్నారు. అందులో భాగంగానే మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు, నిష్ణాతుల అధ్యాపకులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రేణుకుంట్ల సునీత, పీఏసీఎస్ చైర్మన్లు బిల్లా ఉదయ్ రెడ్డి, వనం రెడ్డి, జక్కు రమేష్ స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, మన బడి మన బాధ్యత కన్వీనర్ దోమ కుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

పాడి కౌశిక్‌రెడ్డిని బీఆర్ఎస్ నుండి సస్పెండ్ చేయాలి : ముదిరాజ్ మహాసభ



నవతెలంగాణ-హన్మకొండ

ఇటీవల ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకుడు పాడి కౌశిక్‌రెడ్డిని టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని తెలంగాణ ముదిరాజ్ మహాసభ కార్యాలయంలో వరంగల్ అర్బన్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు భయ్యస్వామి, ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్, ఇతర నాయకులతో పల్లెబోయిన అశోక్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఇటీవల ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అతను వెంటనే బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అతనిని పదవి నుంచి తొలగించి పార్టీ నుండి కూడా సస్పెండ్ చేయాలని వరంగల్ జిల్లా ముదిరాజ్ నాయకులందరూ ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారని అన్నారు. పాడి కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పే వరకు మా కార్యచరణ కొనసాగుతుందని ప్రతి పోలీస్ స్టేషన్లో కేసులో నమోదు చేయాలని ,ప్రతి మండల కేంద్రాల వారిగా నిరసనలు నియోజిక వర్గాల వారీగా శాసనసభ్యులను కలిసి వారిపై ఒత్తిడి తీసుకురావాలని ఇలా అనేక రకాలుగా నిరసన తెలపాలని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా మత్స్యశాఖ చైర్మన్ బుస్సా మల్లేశం, ప్రొఫెసర్ దినేష్ కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి, ప్రధాన కార్యదర్శి చొప్పరి సోమయ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సహదేవ్, ధర్మసాగర్ మండలం జడ్పిటిసి పిట్టల శ్రీలత, కొమ్మలు, పులి ప్రభాకర్ ,బయ్య శోభన్ బొలికుంట కుమారస్వామి, కొత్తవాడ ప్రభాకర్ చానబోయిన రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి పఠనం అలవాటుగా మారాలి





నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రతి విద్యార్థి స్వతంత్ర పాఠకునిగా ఎదగడానికి పఠనం ఒక అలవాటుగా మారాలని బాలసాహిత్య రాష్ట్ర పూర్వ విషయానిపుణులు వి.అజయ్ బాబు అన్నారు. కాశిబుగ్గలోని నరేంద్ర నగర్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం పఠనోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పఠనం అలవాటుగా మారితే అదనపు గ్రంధాలు చదివేందుకు, జ్ఞాన సంపదను పెంచుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. ప్రతి పీరియడ్ లో 10 నిమిషాలు విద్యార్థులచే పఠనంచేయించాలన్నారు. అనంతరం ఇన్చార్జి హెచ్ఎం కుమారస్వామి మాట్లాడుతూ ప్రార్థన సమయంలో వేదికపై విద్యార్థులచే పఠనం చేయించాలని, గ్రంథాలయాల్లో పుస్తకాలు చదివించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సిరినాయక్, ఉపాధ్యాయులు శ్రావణ్ కుమార్, సుధా బిందు, కళావతి, సుజాత, శ్రీవాణి, సదాలక్ష్మి, సంపత్, వీరభద్రం, కరుణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : విద్యాశాఖ ఆదేశానుసారం సోమవారం పఠనోత్సవ కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాలఉడుతగూడెంలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చుంచుకాల లింగారావు, ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి, అంగన్‌వాడీ టీచర్ కొండేటి ప్రణీత, ఆయా బరిగెల రాధికలు పాల్గొన్నారు.

దామెర :విద్యార్థులు ధారాళంగా చదవాలని, చదివిన విషయాలను అర్థం చేసుకోవాలని తక్కలపాడు సర్పంచ్ బింగి రాజేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు మురళీధర్ పొందుపరిచిన గణిత భావనలు పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం నర్సింగరావు, ఉపాధ్యాయులు నిర్మల, గోపాల్ రెడ్డి , నరసింహారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, వీరస్వామి, శ్యాంసుందర్, రమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

వేలేరు : మండలవ్యాప్తంగా వివిధగ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల విద్యాశాఖ ఆదేశం మేరకు విద్యార్థులకు చదివే నైపుణ్య పెంపుదలకు పటనోత్సవం కార్యక్రమం ప్రారంభమైంది. ఎంపిపిఎస్ వేలేరు పాఠశాలలో హెచ్ఎం లీలాబాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ ఎఫ్ఎల్ఎన్ నోడల్‌అధికారి మహేష్‌నాయక్ , జెడ్పిహెచెస్ వేలేరు కాంప్లెక్స్ హెచ్‌ఎం నాగకుమారి పాల్గొని మాట్లాడుతూ పటనోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం హెచ్‌ఎం లీలాబాయి విద్యార్థులకు ఒక్కొక్కరికి 6నోటు పుస్తకాలు తన స్వంతఖర్చుతో వితరణ చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో పోటీ తత్వం పెంచేదుకు పఠనోత్సవం ఎంతగానో దోహదపడుతుందని మండల విద్యాధికారి ఈసరీ రవిందర్ అన్నారు. పఠనోత్సవం రీడింగ్ కార్యక్రమం ను, మండలంలోని దామెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల లో మండల విద్యాధికారి ఈసరి రవిందర్, మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్అధికారి ఎల్.మనోహర్‌నాయక్ లు కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం జూన్ 26 నుంచి జూలై 31 వరకు మండలంలోని అన్ని జిల్లా పరిషత్,ఉన్నత, ప్రాథమిక పాఠశాల లో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ,సాంబ శివా రెడ్డి రామాంజనేయులు, బొల్లం సాల్మన్, సిఆర్పీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నడికుడ : మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారంగా పఠనోత్సవ కార్యక్రమాన్ని నడికూడ మండల తొలిమెట్టు నోడల్‌ఆఫీసర్ కాసర్ల చంద్రమౌళి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యా యులు నామాని సాంబయ్య, ఎస్ఎంసి చైర్మన్ అమ్మ హారిక సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాసర్ల చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థుల్లో చదవడం అలవాటుగా మార్చడం, స్వతంత్రంగా చదివే పాఠకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పఠనోత్సవం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య, పరిషవేణి జ్యోతి, బాబురావు, ఎస్ఎంసి చైర్మన్ అమ్మ హారిక లు పాల్గొన్నారు.





విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-వరంగల్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదిన్నర ఏళ్ల గడిచిన విద్యారంగం మాత్రం రోజురోజుకు క్షీణిస్తున్నటువంటి పరిస్థితి ఉంద న్నారు. విద్యారంగంలో సమస్యలు పరిష్కరించకుండా పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలనే ఆలోచనలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలు ఫీజులు నియంత్రణ చట్టం పకడ్బం దీగా అమలు చేయాలి, పెండింగ్ పాఠ్య పుస్తకాలం తక్షణమే పంపిణీ చేయాలి, విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించాలి, ఖాళీగా ఉన్న టీ చర్ పోస్టులను భర్తీచేయాలి,మధ్యాహ్న భోజ నానికి అధిక నిధులు కేటాయిం చాలి లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతి నిధులను అడ్డుకుంటామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్, జిల్లా సహాయ కార్యదర్శి అక్షిత, ఎస్ఎ ఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు శతి, పాషా, తరుణ్, నజీర్,రంజిత్, కృష్ణ, శ్రీహరి,శ్రీనివాస్, జ్యోతి, సంధ్య పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు

ఈస్ట్ జోన్ డీసీపీ పుల్ల కరుణాకర్

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓబులాపూర్ కేర్ ఫార్మసీ కళాశాలలో మత్తు పదార్థాలు మారక దవ్యాలు నివారణ పై విద్యార్థులకు అవగాహన సదస్సు సో మవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈస్ట్ జోన్ డీసీపీ పుల్ల కర్ణాకర్ మాట్లాడుతూ డ్రగ్స్ లో మంచివి చెడువి ఉన్నాయని వాటి గురించి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు .యువత ఆన్‌లైన్ మోసాలకు గురికా వద్దన్నారు. యువత జల్సాలకు అలవాటై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. విద్యార్థులు జూదం లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. కళాశాలలో ర్యాగింగ్ కు పాల్పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ శివరామయ్య, పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు, కళాశాల చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎస్సై రాజేందర్, ఏఎస్ఐ రాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కటాక్షపూర్ క్షతగాత్రులకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన రెండు కుటుంబాలకు చెందిన బంధువులు ఒకే కారులో మేడారం వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు కటాక్ష పూర్ వద్ద లారీ వారు ప్రయాణిస్తున్న కారుని ఢీకొన్న సంఘటనలో ఆదివారం ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయలయ్యి ఎంజిఎం లో చికిత్స పొందుతున్న విషయం తెలుకున్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తీవ్ర దిగ్భ్రాంతికి వ్యక్తం చేస్తూ అర్ధరాత్రి హుటాహుటిన ఎంజిఎం వెళ్లి గాయాలైన వారిని పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులని ఆదేశించారు. డ్రైవింగ్ చేస్తూ గాయపడ్డ ఆదర్శ్ ను ఎమ్మెల్యే పరామర్శించి కుటుంబాన్ని కోల్పోయిన ఆదర్శ్ ను ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇస్తూ ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు ఉన్నారు.

వీధి కుక్కలను నిర్మూలించాలని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-మట్టెవాడ

వీధి కుక్కల దాడిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పది సంవత్సరాల బాలుడు మతి చెందాడని అది మరువక ముందే చాలా మంది పిల్లలపై వీధి కుక్కలు దాడి చేస్తున్న సంఘటనలు రోజు చూస్తున్నామని వెంటనే మున్సిపల్ అధికారులు ప్రభుత్వం స్పందించి వేది కుక్కలను నియంత్రించాలని కోరుతూ బిఎస్పి తూర్పు అధ్యక్షులు భరత్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జన్ను అనిల్, వణం మహేందర్ తూర్పు నాయకులు జన్ను నీలిమ. శ్యామ్ సుందర్, ఎండీ.రఫి, లోకేష్. రాజ్ కుమార్, ఎండీ అబీద్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలో 13 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి ఈరోజు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో ని కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ముందు ధర్నా చేయడం జరిగింది దీనికి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1356 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి ఆర్ డి ప్రసాద్, కో-చైర్మన్ జరుపుల చందూలాల్, డాక్టర్ బి.అనిల్‌కుమార్, డాక్టర్ వీణ,డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ గడ్డం కష్ణ, డాక్టర్ కల్పన,స్వప్న, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ శ్రీధర్‌రావు, శ్రీలత, సంతోష్, దయాకర్, ప్రసన్న రాణి, రమేష్, డాక్టర్ కల్పన, స్వప్న, లక్ష్మన్ నాయకిట ,రాజన్ బాబు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించాలేని మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షులు నకిరేకంటి రామ చందర్ ఆధ్వర్యంలో ఎంపిడీవో చక్రాల సంతోష్ కుమార్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జులై 6 నుండి రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె చేపడుతున్నామన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ ఉద్యోగ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్తగా కార్మికులను నియమిస్తే గ్రామపంచాయతీ తీర్మానం డిపిఓ అనుమతి తర్వాత నియామకాలు జరగాలని కోరారు. పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా గ్రాడ్యుటి గుర్తింపు కార్డు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వెంకన్నపి మహేందర్, మౌనిక, యాకయ్య, కుమారస్వామి, రాజు, దేవేందర్, దీనయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

భవన రంగుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో నోట్ బుక్‌ల పంపిణీ

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ భవన రంగుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేద పెయింటింగ్ కార్మికుల పిల్లలకు నోట్ బుక్ లు అందజేశారు. ఆదివారం హనుమకొండ జూలైవాడ జంక్షన్ లో జరిగిన కార్యక్రమంలో 126 మంది పేద పెయింటింగ్ కార్మికుల పిల్లలకు నోట్‌బుక్ లను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ పేదపెయింటింగ్ కార్మికుల పిల్లలు చదువులకు ఇబ్బంది కలగకుండా సంఘం తరపున వారికి నోట్ బుక్ లు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎండి ఇబ్రహీం, ఎండి ఖయ్యుమ్, ఎస్ కే పర్వేజ్, తాజుద్దీన్ బాబా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ భవన కార్మిక సంఘం నాయకులు ఎండి గౌస్, ఎండి షబ్బీర్, ఎండి సాదిక్, ఖదీర్, శ్రీకాంత్, బి.రాజు, కె.రాజు, కె.కిషన్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
మంగళవారం 27 జూన్ 2023

ఆలయ ఉద్యోగి చిలుముల మహేష్‌కు అవార్డు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి ఆలయంలో పని చేస్తున్న చిలుముల మహేష్‌కు సామజిక, అధ్యాతిక కళా రంగాల్లో విశిష్ట సేవాలం దించినం దుకు ఆదివారం పరకాలలో క్రాంతి జ్యోతి మహిళా సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవార్డు అందుకున్నారు. ఆ సంస్థ చైర్‌పర్సన్ రజినిరుద్రమ్మ, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రముఖ భారత ప్రతినిధి బింగి నరేందర్‌గౌడ్, బలగం మూవీ యాక్టర్స్ చేతులమీదుగా అవార్డు తీకోవడం జరిగింది. ఈసంద ర్భంగా పలువురు మహేష్‌ను పలువురు అభినందిచారు.

కాటారం తాత్కాలిక ఉపసర్పంచ్‌గా బుర్ర లక్ష్మన్‌గౌడ్

నవతెలంగాణ-డెస్క్

కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన తాత్కా లిక ఉపసర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కాటారం వార్డు సభ్యులు బుర్ర లక్ష్మణ్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ ఎన్నికకు ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ ఆర్. ఉపేంద్రయ్య సమక్షంలో నిర్వహించారు. కాటా రం సర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపీటీసీ తోట జనార్ధన్, గ్రామ కార్యదర్శి షకీంఖాన్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ బుర్ర లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ కాటారం గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన వార్డు సభ్యులకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.



అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్ రావు

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు.మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన పెద్దతూండ్ల మాజి సర్పంచ్ చంద్రు నాయక్ తల్లి సాలమ్మ ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే సోమవారం బాధిత కుటుంబాన్ని పరమార్శించి ఓదార్చారు. ఈకార్యక్రమంలో మండల ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, సింగిల్ విండో చైర్మన్ డైరెక్టర్ ఇప్ప మొండయ్య, కిషన్‌నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మన ఊరు మైసమ్మ-ఊరు కొలుపు ఉత్సవాలు

మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ గ్రామప్రజలకు తెలియజేయునది ఏమనగా మన ఊరు మైసమ్మ తల్లీ ఊరు కొలుపు ఉత్సవాలు జులై1వ తేదీ శనివారం నుండి ప్రారంభమై జులై 2వతేదీ ఆదివారం వరకు జరుగును. జులై 2న ఆదివారం ఉదయం 5.00 గంటల నుండి 11.30 గంటల వరకు ఊరు కట్టడి జరుగును. కావున ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలు సహకరించగలరని గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చెల్పూర్ ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా రామస్వామి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా అల్లూరి రామస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్సీసెల్ మండల శాఖ అధ్యక్షుడు ఆరుమూల ఎల్లస్వామి తెలిపారు. సోమవారం చెల్పూర్. గొల్లపల్లి గ్రామంలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అల్లూరి రామస్వామి, ఉపాధ్యక్షులుగా పెర్క యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి గణేష్, సహాయ కార్యదర్శిగా దారకొండ శంకర్, కోశాధికారిగా పొన్నగంటి కరుణాకర్, ప్రచార కార్య దర్శిగా గాజుల రాజయ్య, కార్యవర్గ సభ్యులుగా సోమిడి శంకర్, దొడ్డే శంకర్, ఎనమల్ల నవీన్, బోడ చిరు, దారకొండ మొగిలి, నేరెళ్ల ప్రవీణ్, అల్లూరి పెద్ద ఐలయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు జెట్టి కనకరాజు, ఎంపీపీ కాబట్టి రజిత రవీందం, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు దొడ్డి రఘు మండల ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శులు, మొలుగూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.



బొమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక

అధ్యక్షురాలిగా తోడె లక్ష్మి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో ఏఐసీసీ సెక్రెటరీ, మాజీ మంత్రివర్యులు, మంథని శాసనసభ్యులు శ్రీధర్ బాబు, దుద్దిల్ల శ్రీను బాబుల ఆదేశాల మేరకు సోమవారం బొమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళ కమిటీ మండల అధ్యక్షురాలు బందెలా సత్తమ్మ, మహదేవపూర్ మండల జడ్పీటీసీ గుడాల అరుణ,శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. బొమ్మాపూర్ గ్రామఅధ్యక్షురాలిగా తోడే లక్ష్మి, ఉపాధ్యక్షురాలలిగా గద్దె స్వరూప, ప్రధాన కార్యదర్శిగా వెన్నపురెడ్డి గౌరక్క, కార్యదర్శిగా ఎంపెళ్ళి పొసక్క, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గోనె పద్మ, సెక్రటరీగా - గోశిక పద్మ కార్యవర్గ సభ్యులుగా ఒడేటి రజిత, సింగిరెడ్డి పద్మ, ముల్కళ్ళ వెంకటమ్మా, పీక వెంకటమ్మమల్లేష్‌లున్నారు. ఈకార్యక్రమంలో బొమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల చంద్రశేఖర్ రెడ్డి, మాడక వెంకట్‌రెడ్డి, ఒడేటి లచ్చిరెడ్డి, మల్లేష్, భాస్కర్, వెంకటి యూత్ కాంగ్రెస్ నాయకులు దోమల రాజేష్ మహదేవపూర్ మండల్ ఎన్ఎస్‌యూఐ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంద్ విజయవంతం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మహదేవపూర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పలు పాఠ శాలలు విజయవంతంగా బంద్ చేయడం జరిగింది. మహదేవపూర్ నగర కార్యదర్శి గోగుల కృష్ణ మాట్లాడుతూ మహదేవపూర్ మండలం కేంద్రంలో ఉన్న పాఠశాలలు విజయవంతంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో బంద్ చేయడం జరిగింది. తెలంగాణ వచ్చి దశాబ్ది కాలమైన ప్రాథమిక విద్యకు విద్యా ర్థులు దూరమైపోతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక ఎంతో మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, అదేవిధంగా మూసివేసిన పాఠ శాలలను పున:ప్రారంభించాలని ప్రభు త్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏబీవీపీ తగినబుద్ధి చెబుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అభి వృద్ధి చేయాలని కోరారు. పాఠశాలల బంద్‌కు సహకరించిన విద్యాసంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు జోడు వెంకటేష్, రవితేజతో పాటు, రాహుల్, హరి, శేఖర్, సాయిరాం, అనిల్ పాల్గొన్నారు.

అనుమతి పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోళ్లు చేయాలి : ఏడీఏ

నవతెలంగాణ-డెస్క్

అనుమతులు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏటూరునాగారం వ్యవసాయ సంచాలకులు ఎస్. శ్రీధర్ రైతులకు సూచించారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి నర్సింహరావు తోకలిసి మండలంలోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాలు తనిఖీలు చేపట్టారు. ఎమ్మార్పీ ధరల కంటే విత్తనాలు అధిక ధరలకు విక్రయించి నట్లైతే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దుకాణం దార్లకు హెచ్చరించారు.విత్తనాలు కొనుగోలు చేసిన సమయంలో తప్పకుండా సంబంధించిన దుకాణాల దారులవద్ద బిల్లును తీసుకోవాలని రైతులకు తెలిపారు. ఎరువుల దుకాణాల ముందు ఎరువులు,పురుగు మందులు, విత్తనాల నిల్వలు, ఎమ్మార్పీ ధరలు సూచించే పట్టికను ఏర్పాటు చేయాలని దుకాణదారులను ఆదేశించారు.

ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్ క్రిష్ణఆదిత్య

నవతెలంగాణ-ములుగు



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య అదనపు కలెక్టర్ లోకల్‌బాడీ ఇలా త్రిపాఠి, డిఆర్‌ఓ రమాదేవిలతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భూసమస్యలపై-34, పెన్షన్లు మంజూరుకు 15, రెండు పడకల గదుల కొరకు 10, దళిత బంధు కోరుతూ 09, బీసీ బంధు కోరుతూ 11 రాగా ఇతర సమస్యలపై 08 , మొత్తం 87 దరఖాస్తులు స్వీకరించారు. కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన సంబంధిత శాఖాధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు వివిధ శాఖలలో మంజూరై పెండింగ్ లో ఉన్న పనులను 15 రోజులలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ములుగు వెలుగు అటెండెన్స్ ఆప్‌లో సిబ్బంది తప్పనిసరిగా హాజరు వేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. వర్షాకాలంలో పశువులకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున ముందస్తు అన్నిఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ బావులకు ఎక్కువ విద్యుత్ వినియోగం లోకి వస్తున్న నేపథ్యంలో అవసరం ఉన్న దగ్గర ట్రాన్స్‌ఫార్మర్లకు అధిక లోడ్ పడకుండా ఏర్పాట్లు చేయవలసిందిగా ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. మీసేవ ఆన్‌లైన్‌లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమైన దృష్ట్యా విద్యార్థుల హాజరు శాతాన్ని, అదే విధంగా హాస్టల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, సంబంధిత అధికారులను ఆదే శించారు. వర్షాకాలం ప్రారంభమైనందున గోదావరి పరివాహక ప్రాంతాలైన వాజేడు, వెంకటాపురం, ఏటూర్ నాగారం, మంగపేట, కన్నాయిగూడెం మం డలాల్లో కిరాణషాపు యజమానులకు బఫర్ స్టాక్ పెట్టుకోవాలని ముందస్తు సమాచారం తెలిపి మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రసూనరాణీ, జిల్లా వైద్యాధికారి అప్పయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తుల రవి, బ్యాంకు మేనేజర్ రాజ్‌కుమార్, డీవైఎస్ఓ వెంకటరమణాచారి, జిల్లా మార్కెట్ అధికారి సుచరిత, విద్యాశాఖ అధికారి జి.పానిని, వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డీసీఓ సర్దార్ సింగ్, వెటర్నిటీ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత, జిల్లా విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, డీపీఆర్ఓ రఫీక్, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోడు రైతులకు పట్టాల పంపిణీ

మండలంలోని 12 గ్రామాల్లో 290 మంది గిరిజనులకు పోడు పట్టాలు

ఎంపీపీ బి.రాణీబాయి రామారావు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

గత కొన్నేళ్లుగా పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు కేసీఆర్ ప్రభుత్వం ఈ నెల 30 నుంచి పోడు పట్టాల పంపిణీ చేస్తుందని మహదేవ్‌పూర్ ఎంపీపీ బి.రాణీబా యిరామారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 30న కొమురంభీం ఆసిఫాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని ఎంపీపీ బి.రాణీబాయి రామారావు పేర్కొన్నారు. మహదేవ్‌పూర్ మండలంలోని 12 గ్రామాల్లోని 290 మంది గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేస్తామని, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా పరిషత్ చైర్మన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా చేతుల మీదుగా పోడు రైతు లకు పట్టాలు పంపిణీ చేస్తామని ఎంపీపీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోడుపట్టాలు పొందిన గిరిజన రైతులు రైతుబంధు కోసం వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని, పోడు రైతులకు రైతు బంధు, రైతు భీమా వర్తిస్తుందని ఎంపీపీ బి.రాణీబాయి రామారావు పేర్కొన్నారు. పోడు సమస్యకు పరిష్కారం చేయాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పానికి గిరిజనులు కృతజ్ఞతులై ఉం డాలని ఎంపీపీ బి.రాణీబాయిరామారావు అభిప్రాయపడ్డారు.



బీఆర్ఎస్ అండగా ఉంటుంది

మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్

నవతెలంగాణ-ములుగు

దివంగత నేత ములుగు జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు కుసుమ జగదీష్ అకాల మరణం పట్ల ములుగు మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంతాపం తెలియజేసి అనంతరం ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ జగదీశ్ అన్న మరణం జిల్లాలో పార్టీకి తీరని లోటని అది పూడ్చలేనిదన్నారు. అదేవిధంగా అన్న మరణం పట్ల కార్యకర్తలు మనోవేదనతో ఉన్నారని, వారందరిని ఈ సందర్భంగా ఎక్కడ కూడా ధైర్యం కోల్పోవద్దని బాదం ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లాపై ప్రత్యేకంగా ములుగు నియోజకవర్గంలో పార్టీ అధిష్టానం కేసీఆర్, కేటీఆర్‌లకు ప్రత్యేకమైన ప్రేమ దృష్టి ఉన్నాయని, ఖచ్చితంగా ఇక్కడ బీఆర్ఎస్ నాయకులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని, ఆదుకుంటుందని తెలిపారు. పార్టీ పరిస్థితులను అధిష్టానం పెద్దలకు వివరించామని రాబోయే పది రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని పార్టీని మరింత బలోపేతం చేసి అధిష్టానం పెద్దల అండదండలతో ములుగు జిల్లాపై గులాబీజెండా ఎగురవేసే విధంగా జిల్లాలోని పార్టీ శ్రేణులఅందరూ సైనికుల్లాగా పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. త్వరలోనే జిలాలోని పార్టీ ముఖ్యనాయకులతో అధిష్టానం పెద్దలు చర్చించబోతున్నారని ఇక్కడి పరిస్థితులను రాబోయేరోజుల్లో తీసుకోవాల్సిన కార్యక్రమాలు కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పార్టీ ముందుకు సాగుతుందని ఎవరు కూడా అపోహలకు వెళ్లకుండా పార్టీ అభివృద్ధిలో భాగస్వామ్యమై పార్టీ చేపట్టిన అభివృద్ధి పథకాలను, పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ్‌రామ్‌నాయక్, ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొగిల మహేష్, ములుగు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు శీలం మధు, ములుగు జిల్లా బీసీసెల్ విభాగం అధ్యక్షులు రాసమల్ల సురేందర్, ములుగు పట్టణ కమిటీ అధ్యక్షులు చెన్న విజయ్, అబ్బాపురం ఎంపీటీసీ రాధిక కుమార్, ములుగు మండల ఎస్టీసెల్ అధ్యక్షులు రాందాస్, దేవనగర్ సర్పంచ్ రాములు, గజ్జి నాగేష్, బల్గూరి అశోక్, మహమ్మద్ ఖాసీం, రాజేందర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికి బీజేపీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రతిఇంటికి బీజేపి సంక్షేమ పథకాలు ఎలా వర్తిస్తున్నాయో విశదీకరిస్తున్నారు బిజెపి నాయకులు. సోమవారం మండలంలోని పసర నాగారం గ్రామంలో 71, 72 బూత్ నెంబర్లలో సమిష్టిగా ప్రచారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం 9 సంవత్సరాలు పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికి మోడీ ప్రభుత్వ విజయాలు, సంక్షేమ పథకాలు, విదేశాలలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఔన్నత్యము, భారతదేశం యొక్క గౌరవము, పెరిగింది . భారతదేశంలో రామరాజ్యము స్థాపనకే అవినీతి రహిత ప్రభుత్వాన్ని నరేంద్ర మోడీ అందిస్తున్నారని, వివిధ సంక్షేమ పథకాలను ప్రజలలో గ్రామాగ్రామాన జాతీయ ఉపాధి హామీ పథకం కింద సీసీరోడ్లు, తదితర సంక్షేమ పథకాలు అన్నింటిని బీజేపీ ప్రభుత్వం చేస్తుందని కార్యకర్తలు ప్రచారం చేయడం జరిగింది. ఈప్రచారంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ, భూత్ అధ్యక్షులు యార్లగడ్డ నాగేశ్వరరావు ,మద్దినేని తేజ రాజు, కొత్త సుధాకర్ రెడ్డి, కొమరపాలెం ధర్మారావు, బైరి మహిపాల్ రెడ్డి, మండల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ 1 డిపో వి బి ఓ ఎం. రాజు కోరారు. సోమవారం మండలంలోని చెన్నూరులో వరంగల్ 1 డిపో ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఆర్టీసీ సేవలపై అవగాహన కల్పించారు. వరంగల్ 1 డిపో సిఆర్సి ఎం. యాదగిరి తో కలిసి ఆయన మాట్లాడుతూ టి ఎస్ ఆర్ టి సి అనేక రైతులతో ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తుందని అన్నారు. ప్రజల సహకారంతో ఆర్టీసీ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పెళ్లిళ్లతో పాటు ఇతర శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులను అద్దెకు పంపిస్తామని తెలిపారు. పల్లెలకు ఆర్టీసీ సేవలు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆర్టీసీలో ఆన్లైన్ టికెట్ల సౌకర్యంతో ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్కురి పార్వతి రాజేశ్వరరావు, ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, ఉప సర్పంచ్ ఆకారపు ఉపేందర్, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, గ్రామస్తులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నారు పోశాం ఎంటియు 1318 వద్దంటే ఎలా ?

దుంపిలగూడెం రైతులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



వరి నార్లు పోశాం ఎం టి యు 13 18 పోసిన రకం ఇప్పుడు సాగు చేయవద్దంటే ఎలా ఏం చేయాలి పాలు పోవడం లేదని దుంపలగూడెం రైతులు అంటున్నారు. సోమవారం గ్రామంలోని రైతు వేదికలో సమావేశమైన రైతులు ఎం టి యు 1318 రకం పై చర్చించారు. ముందుగా గత నెల రోజుల క్రితము నుండే రైస్ మిల్ వ్యాపారులను ఎం టి యు13 18 రకం సాగు చేసుకుంటామంటే ఓకే అన్నారు. గత రెండు రోజులుగా సాగు చేయవద్దని ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏమి చేయాలో అర్థం కావటం లేదని అంటున్నారు. గత సంవత్సరం ఖరీఫ్ మరియు రబీలో సాగు చేసినప్పుడు ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని ఇప్పుడు అభ్యంతరం చెబుతున్నారని అన్నారు. ఈ ఊరు లక్నవరం చెరువుకు ముందుగా ఉండడం వల్ల లీకేజీ నీరు గ్రామం వరకు ప్రవహిస్తుండడం వల్ల మరియు బోర్ల సౌకర్యం నీటి సౌకర్యం ఉన్న అందరూ ఇప్పటికే వారం పది రోజుల క్రితమే నార్లు పోయడం జరిగిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ పరిస్థితి ఏంటని అంటున్నారు. వరంగల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వాళ్లు ఇచ్చిన ప్రకటనలో సాగు చేసుకునే వెరైటీలలో ఎం టి యు 1318 ఉందన్నారు. నారు పోసి ఉండకపోతే విత్తన బస్తాలను వాపస్ చేసి మరో రకం తెచ్చి ఉండేవాళ్లం ఇప్పుడు ఆ పరిస్థితి లేదు కదా అంటున్నారు. సీజన్ ప్రారంభానికి ముందే గత సంవత్సరం మాదిరిగా ప్రచారం కల్పిస్తే బాగుండేదని ప్రారంభమైన కొద్ది రోజుల తర్వాత ఇలాంటి ప్రకటన చేయడం రైతులను ఇబ్బందికి గురి చేయడం తప్ప మరొకటి కాదని అంటున్నారు. ఆదివారం నాడు సోషల్ మీడియాలో ఎంటీయూ 1318 రకం సాగు చేయవద్దని ప్రకటన చూడడం జరిగిందన్నారు. నారు పోసి ఉండకపోతే విత్తన బస్తాలను వాపస్ చేసి మరో రకం సాగు చేసేవారిని ఇప్పుడు ఆ అవకాశం లేకుండా పోయింది అన్నారు. గ్రామంలో ఇప్పటికే 2000 ఎకరాల పైబడి నార్లు పోసుకోవడం జరిగిందన్నారు. మరో వారం పది రోజుల్లో నాట్లు కూడా ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. వాస్తవానికి ఖరీఫ్ లో ఈ విత్తనం సాధారణ దిగుబడి వస్తుందని రబీ లో మాత్రం దిగుబడి రైతులకు ఆశాజనకంగా ఉందని అన్నారు. ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పన్నాల శ్రీరామ్ రెడ్డి, బొల్లు వెంకన్న, బొబ్బ సంజీవరెడ్డి, సామ సత్తిరెడ్డి సామ నరేందర్ రెడ్డి, వెల్దండి మార్కండేయ, పొడిశెట్టి శ్రీనివాస్, దాసరి వెంకటరెడ్డి, బొల్లు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



కోటగుళ్ళకు రూ. 60 వేలతో ఏసీ బహుకరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవాని సహితగణపేశ్వరాలయం కోటగుళ్లకు సోమవారం గణపురం వాస్తవ్యులు వెనిశెట్టి రాజకుమారి-పంచాక్షరయ్య దంపతులు రూ.60వేలతో ఏసీని బహుకరించారు. గణపురం మండల కేంద్రానికి చెందిన రాజకుమారి పంచాక్షరయ్య దంపతులు వ్యాపార రీత్యా వరంగల్‌లో నివాసముంటున్నారు. జన్మనిచ్చిన ఊరిపై మమకారంతో కోట గుళ్ళ ఆలయానికి ఏసీని బహుకరించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఆలయానికి ఏసీని బహుకరించిన రాజకుమారి పంచాక్షరయ్య దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1999-2000 సంవత్సరం పదవతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సోమవారం నాగులమ్మ ఆలయఆవరణలో సమ్మేళనమయ్యారు. అప్పటి తీపికబుర్లు, చదువులు నేర్పిన గురువులను తలుచుకుంటూ కాసేపు బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం గెట్‌టుగేదర్ పార్టీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మేనం సతీష్,ఓజలచంద్రాచారి,గణేష్, రమేష్, లింగరావు, వీరస్వామి, సమ్మయ్య, రాజయ్య, శ్రీను, శ్యాం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



ఆదివాసి నాయక్‌పోడు యూత్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆదివాసి నాయక్‌పోడు సేవా సంఘం తాత్కాలిక యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర కళాశాల ఆవరణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆదివాసి నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమన్న ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా యూత్ అధ్యక్షుడిగా మాంత నాగరాజు నియమించడం జరిగింది. ఈసమావేశంలో జిల్లా కోశాధికారి తోట రాకేష్ , యూత్ అధ్యక్షులు కాయిత సాగర్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి మెంబర్ భీముని సారయ్య, జిల్లా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలం సూరారం గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఎసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి సోమవారం మృతుల కటుంబసభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా సూరారం గ్రామానికి చెందిన చల్లా లచ్చిరెడ్డి ఇటీవలే మరణించగా వారికుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పడం జరి గింది. కొక్కు రామయ్య ఇటీవలే మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. దుర్గం సమ్మయ్య ఇటీవలే మరణించగా వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వీరి వెంట సూరారం గ్రామ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ రమేష్‌రెడ్డి, చల్లా రాజి రెడ్డి, మోహన్ రెడ్డి, పోశిరెడ్డి, రమేష్ రెడ్డి, లచ్చిరెడ్డి, రాజ బాబు, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్ల తతతతతయ్య, లక్ష్మీనారాయణ, మహేశ్వర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



సీఎం కేసీఆర్ మహారాష్ట్ర పర్యటకు తరలిన మంత్రులు ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్ర పర్యటనకు బయలుదేరారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ నుంచి రోడ్డు మార్గాన రెండు ప్రత్యేక బస్సులు, కార్లతో కూడిన భారీ కాన్వాయ్‌లతో బయలుదేరారు. సీఎం కేసీఆర్ వెంట మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ భానుప్రసాద్‌రావు, మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు ఉన్నారు.